పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు



# కేన్సర్ నివారణలో కీలక ముందడుగు

## కాకినాడ, గుంటూరు, కడపలో రూ.48 కోట్ల రేడియేషన్ పరికరాలు

**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,జూలై 23:** ఆంధ్రప్రదేశ్‌లో క్యాన్సర్ వ్యాధిపై పోరాటానికి మరో ముఖ్యమైన ముందడుగు పడింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర చమురు సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సమావేశంలో, దేశీయ చమురు సంస్థ ఓఎన్జీసీ ద్వారా కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) నిధుల నుంచి రూ.48 కోట్ల విలువైన మూడు అత్యాధునిక రేడియేషన్ మిషన్లను అందించేందుకు అంగీకారం లభించింది. ఒక్కో పరికరం విలువ సుమారు రూ.16 కోట్లు కాగా, వాటిని కాకినాడ, గుంటూరు, కడప ప్రభుత్వ ఆసుపత్రుల్లో త్వరలో ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు.ప్రజలకు శాస్త్రీయంగా, సమర్థవం తంగా చికిత్స:ఈ పరికరాల ద్వారా క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడంతో పాటు, రేడియేషన్ చికిత్సను అత్యంత ఖచ్చితంగా అందించగలుగుతారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ అత్యాధునిక వైద్యసదుపాయాలు అందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళు _న్నట్టు కేంద్ర మంత్రులు తెలిపారు.ఎంపీ సానా సతీష్ బాబు స్పందన:ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు శ్రీ సానా సతీష్ బాబు గారు మాట్లాడుతూ: "ఇది కేవలం సాంకేతిక సహాయం కాదు%ౌ% ప్రజల ప్రాణా లకు నిలిచే ఆశ. క్యాన్సర్ వ్యాధిపై పోరాటంలో కేంద్ర మంత్రుల సహకారం మాకు బలాన్నిస్తోంది. ఓఎన్జీసీ యాజమాన్యం, కేంద్ర మంత్రులు హర్దీప్ సింగ్ పూరి , డా. పెమ్మసాని చంద్రశేఖర్ గార్లకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు."ఈ ప్రయత్నం ద్వారా రాష్ట్రంలోని ముఖ్యమైన జిల్లాల్లోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రాణాపాయమైన క్యాన్సర్ చికిత్స మరింత సులభం కానుంది. రాష్ట్ర ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఈ కార్యక్రమం మైలురాయిగా నిలవనుంది.



# వాట్సాప్ ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం

## జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జులై 23:** రాజమహేంద్రవరం నగర ప్రజలు, జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుధ్యం, ఇంటి పన్నులు, మురుగు నీటి పారుదల, త్రాగునీరు, రోడ్డు మరమ్మతులు, ట్రాఫిక్ సమస్యలు, ధ్రువీకరణ పత్రాల వంటి వివిధ సమస్యలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నేరుగా తెలియజేయేందుకు ప్రత్యేక వాట్సాప్ నెంబరు 89779 35601 ను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్, కమిషనర్(ఎఫ్ఏసి) పి.ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. 89779 35601 నెంబరుకు నగర, జిల్లా పౌరులు తమ పేరు, సమస్య వివరాలు, నివాస ప్రాంతం సమాచారం సహా సందేశం పంపితే, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలియ చేశారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా, వేగంగా అందించాలన్న ఉద్దేశంతో ఈ చర్య తీసుకున్నామని పేర్కొన్న కలెక్టర్, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తీరప్రాంత విపత్తులపై...

# పార్లమెంట్‌లో ఎంపీ సానా ప్రస్తావన

## కేంద్ర హోంశాఖ సమాధానం

### కాకినాడ తీర ప్రాంతానికి రూ.323 కోట్ల ప్రతిపాదన పరిశీలనలో..: కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్.. కాకినాడకు ప్రత్యేక ప్రతిపాదన

**కాకినాడ పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ జూలై 23:** ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాల్లో విపత్తు నివారణ చర్యలపై రాజ్యసభ సమావేశంలో కీలకంగా ప్రశ్నించిన ఎంపీ సానా సతీష్ బాబు గారికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిత్యానం ద రాయ్ గారు సమాధానం ఇచ్చారు.తీరప్రాంత మార్పులపై మ్యాపింగ్ వివరాలు కోరుతూ, ముఖ్యంగా కాకినాడ జిల్లాలో తీరప్రాంత కోతకు గురయ్యే గ్రామాల జాబితా, రాష్ట్రానికి కేటాయించిన నిధులు, చేపట్టిన చర్యలపై ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నించారు.కేంద్ర మంత్రి ఇచ్చిన సమాధానంలో, భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ (ఎన్సిసిఆర్), 1990 నుంచి రిమోట్ సెన్సింగ్ డేటా మరియు జి ఐ ఎస్ మ్యాపింగ్ ద్వారా దేశవ్యాప్తంగా తీరప్రాంత మార్పులను పరిశీలి స్తోందని తెలిపారు.

**కాకినాడ జిల్లాలో కోతకు అత్యధికంగా గురయ్యే ప్రాంతాలు:**

భైరవపాలెం,కొరింగ మడ అడవులు,హోప్ ఐలాండ్ (పశ్చిమం),ఉప్పాడ,నేమాం బీచ్ పొన్నాడ,కోనపాపపేట ఈ ప్రాంతాలు తీరప్రాంత కోతకు బలైపోతున్నట్టు అధ్యయనాల్లో స్పష్టమైందని మంత్రి తెలిపారు.

కేంద్రం తీసుకుంటున్న చర్యలు:

15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం, 2021%–%2026 మధ్య జాతీయ విపత్తు ఉపశమన నిధి (ఎన్డిఎంఎఫ్) కింద రూ.1500 కోట్లు కేటాయింపునకు సిఫార్సు చేశారు. తీరప్రాంత మరియు నదీ ప్రాంతాల కోతపై చర్యలు చేపట్టేందుకు 20.06.2024న మార్గదర్శకాలు జారీచేశారు.మార్గదర్శకాలు ఎంహెచ్ఏ అధికారిక వెబ్‌సైట్ www.ndmindia.mha.gov.inలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**కాకినాడకు ప్రత్యేక ప్రతిపాదన**

కాకినాడ తీరప్రాంత స్థిరీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదన రూ.323 కోట్ల వ్యయంతో ఉందని మంత్రి వెల్లడించారు.ప్రాజెక్టు పరిశీలనలో భాగంగా జాతీయ కార్యనిర్వాహక కమిటీ ఉప కమిటీ నివేదిక, ఉన్నత స్థాయి కమిటీ (హెచ్ ఎల్ సి) ఆమోదం అవసరం ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ సానా సతీష్ బాబు జోక్యం ద్వారా తీరప్రాంత భద్రతపై కేంద్ర ప్రభుత్వం స్పందించిన తీరు ప్రశంస నీయం. మకాకినాడ జిల్లాలో వాస్తవ పరిస్థితులు పార్లమెంట్‌లో ప్రస్తావించి ప్రజల ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం ఆయన చేశారు.







# ఉపాధ్యాయుడు బదిలీ

## డిప్యూటేషన్ పై ఇద్దరు ఉపాధ్యాయులు

**వై రామవరం, పెన్ పవర్, జూలై 23 :** మండలంలో దేవరమడుగుల ఎంపీపీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడుని బదిలీ చేస్తూ, డిప్యూటేషన్ పై ఇద్దరు ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని వై రామవరం ఎంఈఓ కే తాతబ్బాయి దొర తెలిపారు. ఈనెల 17వ తేదీన పెన్ పవర్ దినపత్రికలో వెలువడిన ఈ ఉపాధ్యాయుడు మాకొద్దు కథనం పైన, వచ్చారు తిన్నారు వెళ్లారు, ప్రాథమిక పాఠశాల విద్యార్థుల పరిస్థితి అనే శీర్షిక ఈనెల 19న వెలువడి న కథనాలపై విద్యాశాఖ అధికారులు స్పందించి దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించినట్లు తెలిసింది. ఈ విషయమై వై రామవరం ఎంఈఓ ను వివరణ కోరగా డీఈఓ ఆదేశాల మేరకు దేవరమడుగుల ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుని కిన్నెర్ల ఎంపిపి పాఠశాలకు బదిలీ చేయడం జరిగిందన్నారు. దేవరమడుగుల ఎంపీపీ పాఠశాలకు యార్లగడ్డ, వాన మామిడి గొంది ఎంపీపీ పాఠశాలల నుండి ఒక్కొక్క ఉపాధ్యాయున్ని డిప్యూటేషన్ పై నియమించడం జరిగిందన్నారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

## బధిర విద్యార్థుల కోసం వసతి గృహాల్లో

# ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**కాకినాడ, పెన్ పవర్,జూలై 23:** విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ప్రభుత్వ బధిర బాలుర మరియు బాలికల వసతి గృహాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను బధిర విద్యార్థులు ప్రవేశం పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ శాఖ సహాయ సంచాలకులు ఎ.వి. శ్రీనివాసు తెలిపారు.ప్రస్తుతం కాకినాడ సాంబమూర్తి నగరంలో ఉన్న ప్రభుత్వ బధిరుల పాఠశాలలో నేరుగా చేరిన విద్యార్థులు, అదే ప్రాంగణంలో ఉన్న బధిర బాలికల వసతి గృహంలో కూడా ప్రవేశం పొందవచ్చని వెల్లడించారు. విద్య మరియు వసతి అవసరాల కోసం ఈ అవకాశాన్ని జిల్లా బధిర విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ వసతి గృహాలలో తగిన సదుపాయాలు, పర్యవేక్షణ, మరియు అవసరమైన విద్యా మద్దతు అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు.ప్రవేశానికి సంబంధించిన మరిన్ని వివరాలకు 0884-2352303 నంబరును సంప్రదించాలని సూచించారు. విశేషం:ఇది బధిర పిల్లల విద్యకు మరియు సురక్షిత వసతి ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న మరో పాజిటివ్ చర్యగా భావించవచ్చు. జిల్లాలోని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించు కోవాలని సంక్షేమ శాఖ విజ్ఞప్తి చేసింది.

# ఉపాధి పని చేసిన కార్మికులకు నగదు చెల్లించాలి

**పంచాయితీ సర్పంచ్,పిట్టా రామారావు**
**పీసా చట్టం ఉపాధ్యక్షులు కోటం జయరాజు**





వి.ఆర్.పురం పెన్.పవర్.జూలై.23: మండలంలోని తుష్టివారి గూడెం, పత్తిపాక,గుండు గూడెం చింతరేగు పల్లి,కన్నాయ గూడెం,సున్నవారి గూడెం,చిన్న మట్టపల్లి, వెంకంపాలెం, తదితర గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేస్తున్న కార్మికులకు మే నెల నుండి సుమారు తొమిది వారాలు ఉపాధి పని చేశారని ఈరోజు వరకు వారి వారి ఎక్కాటు లలో నగదు జమ్మ కాక పోవడంతో ఉపాధి కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నామని,ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసు కున్న పంచాయితీ సర్పంచ్ పిట్టా రామారావు, పీసా చట్టం ఉపాధ్యక్షులు కోటం జయరాజు బుధవారం చిన్న మట్టపల్లి పంచాయితీకు సంబంధించిన గ్రామాల్లో తిరుగుతూ ఉపాధి పని చేసే కార్మికులను అడిగి తెలుసు కున్నారు.ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పని చేస్తున్న ఉపాధి కార్మికులకు నిధులు మంజూరు చేసి వారి వారి ఎక్కాటులలో నగదును జమ్మ చేయాలని,పంచాయితీ,సర్పంచ్,పిట్టా రామారావు,పీసా ఉపాధ్యక్షులు కోటం జయరాజు,ఉపాధి హామీ పథకం ద్వారా పని చేస్తున్న కార్మికులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో సోడి రామారావు,పాయం సత్యనారాయణ పిట్టా టింకు, కరుణాకర్,మడివి దుర్గారావు,పిట్టా శంకర్, వీరయ్య, ముత్యాల గణేష్,కోట్ల బాలకృష్ణ,ముత్యాల వెంకన్న, ఉపాధి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కంబాల ఆధ్వర్యంలో నేడు ఉచిత మెగా వైద్యశిబిరం



గోకవరం, పెన్ పవర్,జులై 23: విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, రాజమహేంద్రవరం సన్ స్టార్ హాస్పిటల్ సహకారంతో 24వ తేదీ గురువారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ వైద్య శిబిరంలో షుగర్, గుండె, కిడ్నీ, ఎముకల సమస్యలు, స్త్రీల అనారోగ్య సమస్యలు, జనరల్ మెడిసిన్, తదితర ఆరోగ్య సమస్యలకు ప్రముఖ వైద్యులు పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేస్తారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, కంబాల శ్రీనివాసరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం మూడు నియోజకవర్గాల్లో రామసేన సంస్థ ద్వారా విశేషమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆపదలో ఉన్న అనేక మందికి నిత్యం విద్య, వైద్య, ఆర్థిక పరంగా సహాయ, సహకారాలు అందిస్తున్నానని తెలిపారు.

# పది రోజులలో రైతులకు ఎరువులు పంపిణీ

**అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ సావిత్రి**




అడ్డతీగల, పెన్ పవర్, జూలై 23: అడ్డతీగల మండలం యూరియా కొరతతో విలవి లలు ఆడుతున్నారు. రైతులు వ్యవసాయ పనులు మొదలు కావడంతో మండలంలో యూరియా లేక రైతులు తమ పంట పొలాలకి ఎరువులు అందుబాటులో లేక గవర్నమెంట్ నుంచి వచ్చే సబ్సిడీ ద్వారా రైతు సేవా కేంద్రంలోనూ అందుబాటులో లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. బయట బయట వారి దగ్గర కొనుగోలు చేద్దామంటే ఎక్కువ మొత్తంలో తీసుకుంటున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై దృష్టి సారించి రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా అందుబాటులో తేవాలని రైతులు కోరుచున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ సావిత్రిని వివరణ కోరగా, గ్రోమోర్ సెంటర్లో యూరియా అందుబాటులో ఉందని ఇంకను రైతు సేవా కేంద్రాలకు తరలించలేదని, సీజన్ ప్రారంభం లోగా రైతులకు అందుబాటులో ఉంచుతామని పది రోజుల్లో రైతు సేవా కేంద్రాలకు తరలిస్తామని తెలిపారు.

# వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆండాళ్ అమ్మవారి తిరునక్షత్ర ఉత్సవాలు



ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 23 కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 24 గురువారం నుండి 28 సోమవారం వరకు ఐదు రోజుల పాటు ఆండాళ్ అమ్మవారి తిరునక్షత్ర ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో మారుమోగనుంది. ఈ ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజూ ఉదయం ఆండాళ్ అమ్మవారి సన్నిధిలో ద్రవిడ వేద పారాయణం నిర్వహించబడనుంది. అనంతరం ప్రాకారోత్సవం, తీర్థ ప్రసాదాల పంపిణీ వంటి పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో సాగనున్నాయని ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు.ఆండాళ్ అమ్మవారు భక్తులకు క్షేమం, శాంతి ప్రసాదిస్తారన్న విశ్వాసంతో పలుచోట్ల నుండి భక్తులు ఈ ఉత్సవాలకు తరలివచ్చే అవకాశముంది. ఆలయ అధికారులు భక్తుల కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు సమాచారం.ఉత్సవాల్లో భాగంగా సాంప్రదాయ మూలాలతో కూడిన కార్యక్రమాలు, సంగీత–వాగ్గేయకారుల గానసేవలు కూడా నిర్వహించే యోచనలో ఉన్నట్లు ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. తిరునక్షత్రం రోజైన జూలై 26వ తేదీన ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకార సేవలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి

# వాడపల్లిలో భక్తుల సౌకర్యాల మెరుగు

**కోనసీమ తిరుమలలో మౌలిక సదుపాయాల పెంపు**

**ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళం**





ఆత్రేయపురం పెన్ పవర్ జులై 23: కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో బుధవారం వేకువ జామున స్వామివారి మేలుకొలుపు సేవ, ఐశ్వర్య లక్ష్మీ హోమం, అలంకరణోత్సవం, సుప్రభాత సేవలు అర్చకులు అత్యంత శాస్త్రబద్ధంగా నిర్వహించారు. శనివారం వచ్చే భక్తుల భారీ రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు భక్తుల సౌకర్యాలను మెరుగుపరిచేందుకు చురుకైన చర్యలు చేపట్టారు. రూ.200, రూ.50, ఉచిత దర్శన టికెట్లకు సంబంధించిన క్యూలైన్ల వద్ద టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నారు, తద్వారా భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూస్తున్నారు. ఆలయం లోపల ప్రధాన దర్శన మార్గంలోని ద్వారాలను వెడల్పు చేసే పనులు ప్రారంభమయ్యాయి. ఈ చర్యల వల్ల భక్తుల రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయి.ఈ అభివృద్ధి కార్యక్రమాలను ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు స్వయంగా పర్యవేక్షించారు. ఆలయంలో జరుగుతున్న శ్రీ వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి తణుకు పట్టణానికి చెందిన సప్పా ప్రశాంతి దంపతులు 25,116రూ, విరాళం అందజేశారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రోత్సవాలతో ఆశీర్వచనం చేయగా, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ఎస్ చక్రధర్ రావు, స్వామి వారి చిత్ర పట్టాన్ని అందజేశారు.

# ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా

**సుపరిపాలన తొలి అడుగులో రాజానగరం టిడిపి ఇన్చార్జ్ బొడ్డు**





సీతానగరం, పెన్ పవర్, జూలై 23: ప్రజలకు నియోజకవర్గ అభివృద్ధికి తాను సేవకుడిగా పనిచేస్తానని అన్నారు, సీతానగరం మండలంలోని సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రుడా చైర్మన్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు ఆధ్వర్యంలో మండలంలోని చినకొండేపూడి గ్రామం పంచాయతీ పరిధిలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో చదువుకునే తల్లికి వందనం పథకం వచ్చిందా లేదా పెన్షన్ వస్తుంటే ఎంత వస్తుంది ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు, అనంతరం ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అమలు తీరు ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తూ అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన కొనసాగిస్తున్నారని వివరించారు. విద్యుత్ శాఖ గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి సాధించాలంటే ఎంతో అనుభవజ్ఞులైన సీఎం చంద్రబాబు తోనేసాధ్యమ వుతుందని అభిప్రాయపడ్డారు, ప్రజలు ఎంతో ఉన్నత ఆశయంతో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైన బలం అందించారని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించి కరపత్రాలను ఇంటింటికీ పంచారు, ఈ కార్యక్రమంలో కాండ్రు శేఖర్, గద్దె వెంకటకృష్ణ చౌదరి (నళిని), ఓబులినేని కృష్ణ చైతన్య, టిడిపి అధ్యక్షుడు గెద్దం తిమ్మారావు, సోషల్ మీడియా కన్వీనర్ పుక్కల శ్రీనివాస్, సింగవరం గ్రామ సర్పంచ్ సంగన చిన పోసియ్య, గద్దె నాని, తదితరులు పాల్గొన్నారు,

# ఉపాధి హామీ బకాయిల చెల్లింపుకు డిమాండ్

**ఏజెన్సీ గిరిజన సంఘం, రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా**





గంగవరం, పెన్ పవర్, జూలై 23: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఇజిఎస్) కింద పనిచేసిన కూలీలకు వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఏజెన్సీ గిరిజన సంఘం, రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్)ల ఆధ్వర్యంలో గంగవరం లో ఊరేగింపు, ధర్నా నిర్వహించారు. కొత్తగంగవరం వై జంక్షన్ వద్ద ఎర్ర జెండాలతో మానవ హారం ఏర్పాటు చేస్తూ ప్రారంభమైంది. అక్కడి నుంచి పాతగంగవరం గుండా ఎంపీడీవో కార్యాలయం వరకు నినాదాలతో ప్రదర్శన కొనసాగింది. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘాల నాయకులు కొండమొదలు సర్పంచ్, జిల్లా అధ్యక్షురాలు వేట్ల విజయ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రైతుకూలీ సంఘం సహాయ కార్యదర్శి వంజం జోగారావు మాట్లాడుతూ %–% "ఏప్రిల్ నుండి వందరోజులపాటు పని చేసిన కూలీలకు వేతనాలు ఇంకా చెల్లించలేదని, పథకంలో భారీ అవినీతి జరుగుతున్నదని, రాజవొమ్మంగి, గంగవరం, మారేడుమిల్లి వంటి మండలాల్లో అవకతవకలు నిరంతరంగా వెలుగు చూస్తున్నాయని" ఆరోపించారు.పథకాన్ని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిధులను తగ్గిస్తోందని, దీనికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచి, రోజువారీ కూలీని రూ.600కి పెంచి, తగిన నిధులు విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వేట్ల సత్యనారాయణ, తాటి బుల్లబ్బాయ్, వి.శ్రీరాములు, పీసా కమిటీ కార్యదర్శి కొండ్ల రామిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా బాల మందిర్‌లో మహానుభావుల జయంతి వేడుకలు



కొత్తపేట,పెన్ పవర్, జూలై23:డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలంలోని కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలులో బుధవారం స్వాతంత్ర్య సమరయోధులు బాలగంగాధర తిలక్ ,చంద్రశేఖర్ ఆజాద్ జయంతులను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు చిత్రపటాలకు కరస్పాండెంట్ ఆర్. అనురాధ పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఆమె మాట్లాడుతూ తిలక్ స్వరాజ్యం నా జన్మహక్కు అని నినదించారు. ఆయన న్యాయవాది, సామాజిక సంస్కర్త, జర్నలిస్టు కూడా. ఆయన ప్రజల గుండెల్లో 'లోకమాన్య'గా నిలిచారు. అలాగే చంద్రశేఖర్ ఆజాద్ భారతీయ స్వాతంత్ర్య విప్లవ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఆయన ధైర్యసాహసాలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూకపేయి శివరత్నం, సుధాకర్, సి.ఆర్.పీ.లు రాజ్ కుమార్, బాలు, ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని మహానుభావులకు నివాళులర్పించారు.



## రవాణా శాఖపై మంత్రి మండిపల్లి

# సమీక్షా సమావేశం

**ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం**
**– మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

కాకినాడ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ జూలై 23:రవాణా శాఖ కార్యకలాపాలపై సమగ్ర సమీక్షను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం కాకినాడలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన రహదారి భద్రతపై అవగాహన పెంచే గోడపత్రికను (పోస్టర్) ఆవిష్కరించారు.శాఖ యొక్క ఆదాయ ఆర్జన, క్యాడర్ స్ట్రెంగ్త్, ఎన్‌ఫోర్స్మెంట్ చర్యలపై అధికారులు సమగ్ర సమాచారం ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. ప్రజల ప్రాణభద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు నిర్దేశిత సమయంలోనే జారీ చేయాలని, ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక లోడుతో నడుస్తున్న వాహనాలపై నిఘా పెంచాలని, రోడ్డుప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు.సిబ్బంది సమస్యలపై తక్షణమే స్పందించాల్సిందిగా, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, సాంకేతికతను ఉపయోగించి ఆదాయ వనరులను పెంచే మార్గాలను అన్వేషించాల్సిన అవసరముందని పేర్కొన్నారు.వాతావరణ పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా గ్రీన్ టాక్స్ లో తగ్గింపు ద్వారా వాహనదారులకు ఊరట కల్పించినట్లు తెలిపారు.ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్య తగా తీసుకుంటున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# దేవీపట్నం మండలంలో గ్రామాభివృద్ధిపై కృషి

- ఇందుకూరు-1,ఏనుగులగూడెం సచివాలయాల్లో ఈవోపీఆర్డి రామకృష్ణ అకస్మిక తనిఖీ...
- సర్పంచ్ కుంజం రాజామణి నేతృత్వంలో అధికారులు సచివాలయాల పరిశీలన..
- పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించండి..సిబ్బందికి ఆదేశాలు..
- ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధే లక్ష్యం..
- మెరుగైన సేవల కోసం సచివాలయ ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా సూచనలు



దేవీపట్నం,పెన్ పవర్,జూలై23: దేవీపట్నం మండలంలో గ్రామాభివృద్ధిపై క్రమానుగత చర్యలు కొనసాగుతున్నాయి. ఇందుకు అనుగుణంగా మండలంలోని ఇందుకూరు–1,ఏనుగులగూడెం కాలనీల్లో ఉన్న గ్రామ సచివాలయాలను అకస్మికంగా సందర్శించిన ఈవోపీఆర్డీ రామకృష్ణ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలను దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజామణి నేతృత్వంలో చేపట్టారు.తనిఖీల సందర్భంగా కార్యాలయాల్లోని పలు ముఖ్యమైన రికార్డులను పరిశీలించిన ఈఓపిఆర్డి రామకృష్ణ,సిబ్బందిని కార్యనిర్వహణపై పలువురు ప్రశ్నించారు.కార్యాలయ నిర్వహణ తీరుపై సమీక్ష నిర్వహించి,మరింత అభివృద్ధి దిశగా పలు సూచనలు చేశారు.సచివాలయ పరిధిలోని గ్రామాల ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలంటూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.గ్రామస్తులు స్వచ్ఛతలో భాగస్వాములు కావాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గణపతి,గ్రామస్తులు,మహిళల,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు గ్రామ సచివాలయాల ప్రమాణాలు ఇంకా మెరుగుపరచాలని అధికారుల అభిప్రాయం అని అన్నారు. గ్రామీణాభివృద్ధి,పారదర్శకత లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన సచివాలయ వ్యవస్థ విజయవంతంగా సాగాలంటే అధికారుల అంకితభావం,ప్రజల భాగస్వామ్యం రెండూ అవసరమని పేర్కొన్నారు.



# ఇంటి దొంగతనానికి పాల్పడిన ముగ్గురు దొంగలు అరెస్ట్

## 24 గంటల్లో దర్యాప్తు ద్రాక్షారామ పోలీసులు

## స్వాధీనం చేసుకున్న సొత్తు: రెండు జతల వెండి పట్టీలు ,రూ.5000 నగదు

**ద్రాక్షారామ, పెన్ పవర్,జూలై 23:** రామచంద్రాపురం మండలం నవరత్నాల గడువు రోడ్డులో తాతపూడి గోవిందు అనే వ్యక్తి ఇంట్లో జరిగిన ఇంటి దొంగతనానికి సంబంధించి, 24 గంటల్లో ముద్దాయిలను గుర్తించి అరెస్ట్ చేసిన ఘనత ద్రాక్షారామ పోలీసులకు దక్కింది.జులై 20 నుంచి 22 మధ్య జరిగిన ఈ దొంగతనంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపు తాళం రాడ్ సహాయంతో బద్దలుకొట్టి బీరువాలో ఉన్న రెండు జతల వెండి పట్టీలు (మొత్తం 20 తులాలు) మరియు రూ.5000 నగదు దొంగలించి పోయారు.ద్రాక్షారామ పోలీస్ వారు కేసు నమోదు చేసి, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. అరెస్ట్ చేసిన ముద్దాయిల వివరాలు ఇలా ఉన్నాయి.1. సిమ్మా మణికంఠ (25): తండ్రి శ్రీను, కులం శెట్టిబలిజ, పెద్దాపురం - దర్గా సెంటర్.2. ఆమ్ గోతు బాబు (26): తండ్రి పంతు, కులం లంబాడీ, నల్గొండ జిల్లా %-% లక్ష్మీపురం తండా.3. రమావత్ కోటేష్ (27): తండ్రి ఫకీర్, కులం లంబాడీ, నల్గొండ జిల్లా - పాతర్లగడ్డ తండా.అరెస్ట్ ప్రక్రియ ఇలా సాగింది:జులై 23న మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో తాల్లపొలం గ్రామ శివారులో గస్తీలో ఉన్న హెూంగార్డు 542 కె. వెంకటేశ్వర్లు, రైల్వే ట్రాక్ సమీపంలో అనుమానాస్పదంగా నిలబడి ఉన్న ముగ్గురు వ్యక్తులను గుర్తించి, వెంటనే సమాచారం ఎస్సై కు సమాచారం అందించారు. పోలీసు మధ్యవర్తుల సమక్షంలో వారిని విచారించగా,వారు దొంగతనం చేసినట్లు పోలీసుల ముందు ఒప్పుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు:రెండు జతల వెండి పట్టీలు (20 తులాలు)రూ.5000 నగదు,నిందితులు ఉపయోగించిన టీఎస్ 07 హెచ్ఎస్ 8724 నంబర్ గల పల్సర్ మోటార్ సైకిల్‌ను కూడా పోలీసులు సీజ్ చేశారు.ఈ ఘటనపై ద్రాక్షారామ పోలీసులు స్పందన, దర్యాప్తు వేగవంతంగా జరిపి, నేరస్థులను తక్కువ కాలంలోనే పట్టుకోవడం స్థానిక ప్రజల మన్ననలు పొందింది. పోలీసులు ప్రజలకు భద్రత కల్పించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# గ్రీన్ టాక్స్ రద్దుపై లారీ యూనియన్ సభ్యుల హర్షం

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 23:** గ్రీన్ టాక్స్ రద్దుపై లారీ యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట ఏరియా లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మారిశెట్టి రాధా, యూనియన్ ప్రెసిడెంట్ దవులూరి ఈశ్వరరావు ఆధ్వర్యంలో లారీ యూనియన్ నాయకులు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిసి ఆయన్ను ఘనంగా సత్కరించి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మారిశెట్టి రాధా, దవులూరి ఈశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టాక్స్ రూ.12 వేలు, గ్రీన్ టాక్స్ 24వేలు వెలసి సంవత్సరానికి 36వేలు టాక్స్‌లు లారీ ఓనర్స్ కట్టలేక అనేక ఇబ్బందు లకి గురి కావడమే కాకుండా లారీలను అమ్ముకున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పాదయా త్ర చేస్తున్న సందర్భంలో విజయవాడలో రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వై వి ఈశ్వరరావు లోకేష్ పాదయాత్రలో ఆయన కలిసి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రీన్ టాక్స్ తగ్గించాలని కోరడం ఆయన వెంటనే స్పందించి ప్రభుత్వం వచ్చిన సంవత్సరం లోపే టాక్స్ రద్దు చేస్తామని తెలియజేయడం జరిగిందన్నారు. అదేవి ధంగా అనకా పల్లిలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను కలిసి గ్రీన్ టాక్స్ రద్దు చేయాలని కోరడంతో ఆయన కూడా స్పందించి కూటమి ప్రభుత్వం వచ్చి న వెంటనే గ్రీన్ టాక్స్ రద్దు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్, మారిశెట్టి బద్రం, పాండ్రంగి రాంబాబు,మారిశెట్టి గణేశ్వరరావు, తిరుమలరాజు మురళిరాజు, సుబ్బరాజు, సుంకర శ్రీనివాస రావు, బుజ్జి, సత్తిబాబు, పులి వెంకటరాజు,మణి రమణ, ప్రతాప్, శివ,హనుమాన్, దుర్గ, రాజేష్, జగ్గంపేట ఏరియా లారీ ఓనర్స్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# గోవుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట



**రాజవొమ్మంగి, పెన్ పవర్, జూలై 23:** రాజవొమ్మంగి పోలీసుల నిఘాలో పశువుల అక్రమ రవాణా ఘటన వెలుగులోకి వచ్చింది. జూలై ఇరవైమూడవ తేదీ ఉదయం కింద్రజంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు జరుగుతున్న సమయంలో ఈ ఘటన నమోదైంది.పోలీసు శాఖకు చేరిన సమాచారం మేరకు రాజవొమ్మంగి ఎస్ఐ నరసింహమూర్తి ఆధ్వర్యంలో గస్తీ బృందం వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో, ఒక వాహనంలో రెండు ఆవులు, ఒక దూడను రహస్యంగా తరలిస్తున్నారని గుర్తించారు. దీనికి సంబంధించిన వాహనంలో ప్రయాణిస్తున్న దుసరిపాము గ్రామానికి చెందిన ములపర్తి శ్రీనుబాబు, కొల్లు ప్రదీప్ కుమార్, పెదపూడి వెంకటరమణలను అదుపులోకి తీసుకుని, వారిపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.వ్యక్తమవుతోంద చట్ట విరుద్ధంగా పశువులను తరలించే యత్నాన్ని పోలీసులు అడ్డుకునిన తీరుపై ప్రజల్లో ప్రశంస వ్యక్తమవుతోంది.





# వర్షాల కాంతంలో పచ్చదనపు పల్లకి..

## ఇందుకూరుపేట పొలాలు నవ యవ్వనంగా..

**దేవీపట్నం,పెన్ పవర్,జూలై23:** దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో నేలకి పచ్చని చీర కట్టుకున్నట్టుగా మారింది.మట్టికాణి ముచ్చటగా,వరి నాట్లు నాటిన పొలాలు ప్రకృతితో సయ్యాటలాడుతున్నాయి.మొన్నటి వరకు తాళాలు వేసుకున్న పొలాలు ఇప్పుడు సమృద్ధిగా నిండిపోతూ,గ్రామీణ భూమికకు కొత్త రంగులు అద్దుతున్నాయి.సమయానికే వర్షాలు కురవడం,సాగునీటి లభ్యత మెరుగవడం వలన ఈ ఏడాది పంటలపై మంచి ఆశలు పెట్టుకున్నట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వర్షపాతం పెరిగినప్పటినుంచి వ్యవసాయ కార్యకలాపాలు ఊపందుకున్నాయి.ఈ సీజన్ లో వరి పంట ఫలభరితంగా ఉంటుందని ఆశాభావంతో రైతులు చెబుతున్నారు.గ్రామీణ జీవనశైలికి ప్రాణవాయువు లాంటి ఈ వరి పొలాలు ఇప్పుడు పర్యాటకుల కళ్లకు కాటుకల్లా మారిపోయాయి.గాలిలో ఊగిపోతున్న నాట్లు,గాలి తాకినప్పుడల్లా పచ్చని అలలుగా మసులుతున్న మొక్కలు,ఇవన్నీ కలిసి రైతు చెమటకు విలువ చేకూరుస్తున్న ఆవిష్కృత ప్రకృతి అందాల విందుగా నిలుస్తున్నాయి.

# సీఎం హామీల అమలును కలెక్టర్ ఆకస్మిక పరిశీలన

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జులై 23:** తూర్పు గోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం, మలకపల్లి గ్రామంలో సీఎం కాన్వాయ్‌లో ప్రయాణించిన కామన్ మ్యాన్ సానమండ్ర పోసిబాబు కుటుంబం, అలాగే "పీ-4" కార్యక్రమంలో పాల్గొన్న ములపర్తి సుజాత కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల అమలు పురోగతిని బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1వ తేదీన ముఖ్యమంత్రి గ్రామ పర్యటన సందర్భంగా పోసిబాబు కుటుంబ ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకుని, నివాస నిర్మాణం, ఉపాధి అవకాశాల కోసం చేయూతగా సహాయాన్ని అందించేందుకు అధికారులను ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ములపర్తి సుజాత కుటుంబానికి కూడా స్వంత ఇంటి నిర్మాణానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విషయాన్ని ఆమె తెలిపారు. ఈ హామీలను 100 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. పోసిబాబు కుటుంబాన్ని తాను స్వయంగా దత్తత తీసుకున్నట్లు తెలియజేసిన కలెక్టర్, వారి గృహ నిర్మాణ పనులను ఆగస్టు 15వ తేదీలోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను



ఆదేశించారు. జీవనోపాధి దృక్పథంతో ప్రతిపాదించిన గోకులం షెడ్యూల్ నిర్మాణానికి మంజూరు ఉత్తర్వులు తక్షణమే జారీ చేసి, పనులను వేగంగా పూర్తి చేయాలని ఎంపిడివోను ఆదేశించారు. ఈ సందర్భంగా మలకపల్లి గ్రామంలో సానమండ్ర పోసిబాబు, ములపర్తి సుజాత గృహ నిర్మాణ పురోగతిని



కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. సంబంధిత శాఖలతో సమన్వయం కలిగి పనుల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో హౌసింగ్ ఇంచార్జ్ పీడీ ఎస్.భాస్కర్ రెడ్డి, డీఈ టి.శేఖర్ బాబు, తహసీల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపిడివో రెడ్డి, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

- ప్రత్తిపాడు హైస్కూల్లో ఎస్సై లక్ష్మీకాంతం విస్తృత అవగాహన
- విద్యార్థులు చదువు, వ్యక్తిత్వ వికాసం పై దృష్టి సారించాలి





**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 23 :** సమాజంలో పిల్లలు భవిష్యత్ పౌరులుగా ఎదగాలంటే చిన్ననాటి నుంచే వారికి మానసిక, శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణపైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రత్తిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రత్తిపాడు ఎస్సై ఎస్. లక్ష్మీకాంతం మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితంలో ధైర్యం, నిర్ణయశక్తితో పాటు నైతిక విలువలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వాడకాన్ని సమాజం నుంచి తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. "గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకం విద్యార్థుల భవిష్యత్తును పాడు చేస్తుంది. అలాంటి ఆకర్షణలకు లొంగకుండా, చదువుపై, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలి," అని ఆమె హితవు పలికారు. అలాగే, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, ఏపీకే ఫైల్స్, బెటింగ్ యాప్స్ వంటివి ఎంతో ప్రమాదకరమని, వాటిని తప్పనిసరిగా నివారించాలన్నారు. ప్రస్తుతం చిన్న వయస్సులోనే విద్యార్థులు సెల్‌ఫోన్‌కు బానిసలవుతున్నారని, టెక్నాలజీని విజ్ఞానార్థంగా ఉపయోగించుకోవాలని, కానీ దాని వలన తప్పుదారి పడొద్దని హెచ్చరించారు. ముఖ్యంగా సోషల్ మీడియా, గేమ్స్, డేటింగ్ యాప్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని, ప్రేమ అనే మాయలో పడి తమ లక్ష్యాలు వదులుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గోవిందు, ఏసుబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# వీధి సుబ్రహ్మణ్యం హత్య వెనుక కుట్రల ముద్ర

## సిట్ దర్యాప్తు కోసం డిమాండ్: సరిపెల్ల రాజేష్

- "రూ.20 వేలు కోసమే హత్య చేశారన్నది ఓ కట్టు కథ.. వెనుక పెద్దల హస్తం ఉంది"
- సూటిగా స్పందించిన టీడీపీ నేత

**కాకినాడ స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,జూలై 23:** వీధి సుబ్రహ్మణ్యం హత్య వెనుక గోప్యమైన కుట్రలు, ప్రముఖుల హస్తం, రాజకీయ ప్రేరణలున్నాయని తెలుగుదేశం పార్టీ నాయకుడు సరిపెల్ల రాజేష్ బుధవారం మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. కాకినాడలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "ఈ హత్యకు సూత్రధారులు బయటపడాలంటే సిట్ దర్యాప్తు కమిషన్ అవసరమని" డిమాండ్ చేశారు.

**"రూ.20 వేలు కోసమే హత్య" అనడం అసంబద్ధం:**

ఎమ్మెల్సీ అనంత బాబుపై దుశ్చర్య ఆరోపణలు కొనసాగుతున్న నేపథ్యంలో, రాజేష్ స్పందిస్తూ, "ఒక వ్యక్తిని కేవలం రూ.20 వేలు కోసం హత్య చేశారన్నది అసంభవమైన కథ. ఇది నిజాన్ని దాచేందుకు తయారుచేసిన ఓ దుర్మార్గపు నాటకం" అని అన్నారు.వీధి సుబ్రహ్మణ్యం వద్ద ప్రభావశీలులపై బలమైన ఆధారాలు ఉన్నాయన్నది అందరికీ తెలుసని, అదే కారణంగా అతనిని మట్టుబెట్టారని ఆరోపించారు. రాజకీయ ముఠాలు, అధికారుల హస్తం ఈ హత్య వెనుక ఉన్నదని ఆయన స్పష్టం చేశారు.సిట్ దర్యాప్తు వేగవంతం చేయాలి:ఈ హత్య వెనుక నిజాలు వెలుగులోకి రావాలంటే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) వేగంగా, పారదర్శకంగా దర్యాప్తు జరపాలని రాజేష్ డిమాండ్ చేశారు. దోషులకు తప్పనిసరిగా శిక్షపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.

**దళితులపై నాటి ప్రభుత్వ హింసపై ఆరోపణలు:**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

"వైసీపీ గత పాలనలో దళితులపై పలు హత్యలు, అణచివేతలు చోటుచేసుకున్నాయి. వీధి సుబ్రహ్మణ్యం హత్య కూడా అదే కోవలో భాగం" అని విమర్శించారు.

**సుబ్రహ్మణ్యం కుటుంబానికి పూర్తి మద్దతు:**

సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామన్న హామీని తెలుగుదేశం పార్టీ తరపున వెల్లడించిన రాజేష్, ఈ విషయంలో న్యాయం జరగడానికి పోరాడతామని చెప్పారు. ఈ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ప్రజలు ఈ అంశంపై చైతన్యవంతంగా స్పందించాలని, న్యాయం కోసం గళమెత్తాలని వారు పిలుపునిచ్చారు.

# సచివాలయ సిబ్బందిని ఘనంగా సత్కరించిన గ్రామ సర్పంచ్ రామలక్ష్మి

**కొత్తపేట, పెన్ పవర్, జూలై23బీ** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామం 2019%-%2025 కాలానికి గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన గ్రామ సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి,నాయకులు కుడుపూడి వెంకటేశ్వరరావు సహాకారంతో మోడేకుర్రు గ్రామాభివృద్ధికి అంకిత భావంతో పనిచేసిన గ్రామ సచివాలయ సిబ్బందికి బుధవారం ఘనంగా గౌరవ సత్కారాలు నిర్వహించారు.ఈసందర్భంగా రామలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2019లో పంచాయతీరాజ్ విభాగం మార్గదర్శకంలో బాగంగా కొత్త సంస్కరణగా గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టింది.గత ప్రభుత్వ సమయంలో ఈ గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామంలో ప్రజలకు నవరత్నాల పథకాలుకు సంబంధించిన 540 రకాల సేవలను,ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోని సూపర్ సిక్స్ పథకాలు విషయంలో వారు సమర్థవంతంగా సేవలు అందించారని, అందువల్ల సచివాలయ సిబ్బందిని



గౌరవిస్తూ వారి సేవలను అభినందించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి శ్రీనివాస్, వార్డు సభ్యులు గన్నవరపు స్వప్న జోజి , గంటా ఆదిలక్ష్మి, కడలి మీరా సాహెబ్, మోర్త విజయలక్ష్మి సత్యనారాయణ, మైగాపుల సూర్యకుమారి అమ్మిరాజు ,పంచాయతీ కార్యదర్శి రంభాల శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది పాల్గొని సచివాలయ సిబ్బందిని అభినందించారు.



## బిగ్ హెల్ప్ సేవలు అమూల్యమైనవి: ఎస్. జ్యోతిబసు



**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 23:** మండలంలోని వాడపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన స్పాన్సర్ ఎ చైల్డ్ కార్యక్రమంలో, బిగ్ హెల్ప్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు జూన్ నెలకు సంబంధించిన స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూ.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. జ్యోతిబసు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. వంశీకృష్ణ విద్యార్థులకు స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్. జ్యోతిబసు మాట్లాడుతూ, బిగ్ హెల్ప్ సంస్థ అందిస్తున్న విద్యా సేవలు అమూల్యమైనవని, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయం అని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వాడపల్లి ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.వి.వి.ఎన్.ఎస్ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పిల్లల ముఖాల్లో ఆనందం చూడటం, వారికి అందిన ప్రోత్సాహం వల్ల ఏర్పడిన ఉత్సాహం, ఈ కార్యక్రమ విజయవంతతకు నిదర్శనంగా నిలిచిందిఅన్నారు

## కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి



**మండపేట, పెన్ పవర్ జూలై 23:** జిల్లాలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోనసీమ జిల్లాఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. బుధవారం మండపేటలో ఏకుల సత్యనారాయణ కళ్యాణ మండపంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. సమావేశానికి జిల్లా అసోసియేషన్ కార్యదర్శి కాళ్ల సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్మిక శాఖ అధికారి కాశి నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. కార్మికులు తమ తమ గుర్తింపు కార్డులు రెన్యువల్ చేసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షులు కట్టా వెంకట రమణ మాట్లాడుతూ అన్ని మండలాలలో మండల కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. శెట్టి నాగేశ్వరరావుకు సత్కారంవైసిపి కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన శెట్టి నాగేశ్వరరావును జిల్లా యూనియన్ సత్కరించింది. జిల్లా ఉపాధ్యక్షులు చాగంటి నరశింహరావు, సహ కార్యదర్శి వంగలపూడి శివ కుమార్, కోశాధికారి శింగవరపుసత్యవర రాం ప్రసాద్, సహ కోశాధికారి బళ్ల శ్రీధరరావు, జిల్లాసలహాదారులు సుందర రెడ్డి నాయుడు, బత్తుల జనార్ధన రావు, గాలిదేవర వెంకట రమణమూర్తి,మండపేట అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, లీగల్ అడ్వైజర్, న్యాయవాది టి. వి. గోవిందరావు తదితరులు ప్రసంగించారు

## త్వరలో ఆదిత్య హాస్పిటల్లో ఎన్టీఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ)



**గోకవరం, పెన్ పవర్, జులై 23 :** మండల కేంద్రం గోకవరంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఎన్టీఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ) అందుబాటులోకి తీసుకురానున్నట్లు హాస్పిటల్ ఛైర్మన్ నామా శ్రీనివాస్ తెలిపారు. బుధవారం హాస్పిటల్లో మెడికల్ ప్రాక్టీషనర్స్ తో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఛైర్మన్ శ్రీనివాస్ మాట్లాడారు. హాస్పిటల్లో గైనకాలజిస్ట్ గా డాక్టర్ భారతి ఎంబిబిఎస్, ఆర్థోపెడిక్ సేవలు డాక్టర్ రవితేజ,జనరల్ మెడిసిన్ డాక్టర్ డివిఎల్ నరసింహారావులు రోగులకు వైద్యసేవలు అందిస్తున్నారని ఈ అవకాశాన్ని ఏజెన్సీ ప్రాంతవాసులు, గోకవరం పరిసర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి హాజరైన పిఎంపిలు,బిఎంపి, ఆర్ఎంపీ లకు ఛైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గూడపాటి ప్రసాద్, డైరెక్టర్ కందుల బాబ్జీ,పాలూరి బోసుబాబు,దాసరి తమ్మన్నదొర తదితరులు ఉన్నారు.

## ఆషాఢమాసం సందర్భంగా అమ్మ వార్లకు సారె సమర్పణ



**టి నరసాపురం, పెన్ పవర్, జూలై 23:** ఆషాఢమాసం పురస్కరించుకొని టి నరసాపురం లలితాపారాయణం గ్రూపు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు బుధవారం గ్రామదేవత ముత్యాలమ్మ తల్లికి,సీతమ్మ వార్లకు చీర జాకెట్టు,గాజులు, పసుపు,కుంకుమలతో పాటు స్వీట్లు, పళ్ళు,పూలు,చలివిడి మొదలగు వాటిని 31 పళ్ళాలతో గ్రామంలో మేళ తాళాలతో గ్రామోత్సవం నిర్వహించి అమ్మవార్లకు సారె సమర్పించారు. అనంతరం వాటిని గ్రామంలోని అన్ని ఆర్యవైశ్య కుటుంబాలకు పంపిణీచేశారు. కార్యక్రమంలో గ్రామంలోని ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మారంపల్లికి రోడ్డు నిర్మిస్తా..

## గ్రామ సభలో ఎమ్మెల్యే బొలి శెట్టి హామీ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 23:** మారంపల్లి గ్రామానికి రోడ్డు నిర్మించి ఇస్తానని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే బొలి శెట్టి శ్రీనివాస్ ఆ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. బుధవారం మారంపల్లి గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రామసభను నిర్వహించారు. ఈ సభకు జనసేన మండల అధ్యక్షులు అడపా ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న రోడ్డు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. అనేక సంవత్సరాలుగా ఈ గ్రామానికి రావాలంటే ఇబ్బందిగా ఉందని ప్రస్తుతం రైల్వే శాఖకు చెందిన స్థలంలో నుండి గ్రామస్తులు రోడ్డు వేసుకుని నడుస్తున్నారని చెప్పారు. త్వరలో ఈ గ్రామానికి మంచి రోడ్డు నిర్మించి ఇస్తానని తెలిపారు. ఈ రహదారి నిమిత్తం ఎకరం 20 సెంట్లు అవసరం ఉందని గ్రామస్తులు రైతులు సహాయ సహకారాలు అందిస్తే తాను కూడా వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందించి రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. ఈ గ్రామంలో త్రీఫేస్ కరెంటు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని త్వరలో ఆ సమస్యను కూడా పరిష్కరిస్తామని చెప్పారు అంతేకాకుండా మారంపల్లి జగన్నాథపురం మధ్యలో ఫ్లైఓవర్ బ్రిడ్జి మంజూర అయిందని ప్రకటించారు. ఈ మిర్చి నిర్మాణం వల్ల రమణ సౌకర్యాలు దొరికే కత్తిన ముందుకు సాగుతాయని రైల్వే గేటు సమస్య ఉండదని తెలిపారు అంతేకాకుండా ఈ బ్రిడ్జి నిర్మాణం చేపడితే మారంపల్లి గ్రామానికి వెళ్లడానికి ఇబ్బందిగా ఉంటుందని రైల్వే శాఖ తనకు చెందిన ఆక్రమించుకుంటుందని వివరించారు. అందువలన ఈ గ్రామానికి వేగంగా రహదారి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. గత ఐదు ఏళ్లలో ప్రజలు రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని వివరించారు. ధాన్యం మిల్లులకు తోలిన 48 గంటల్లో ఈ ఏడాది రైతులు ఖాతాల్లో సొమ్ము జమ అయిందని చెప్పారు. ఇన్పుట్ సబ్సిడీ రైతులకు దొంగ చేశామని తెలిపారు. 40 వేల కోట్లు ఈడి కేసులు జగన్మోహన్ రెడ్డి పై ఉన్నాయని తెలిపారు. వైసిపి పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచినవారు అసెంబ్లీకి వచ్చి అక్కడ ప్రశ్నించాలని అన్నారు. ఎమ్మార్వో సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ గ్రామ సదస్సు నిర్వహించమని ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ సదస్సులో ఫిర్యాదు చేయాలని చెప్పారు. రెవెన్యూ సమస్యలు ఉంటే ఇప్పటికిప్పుడే పరిష్కరిస్తామని చెప్పారు. గ్రామానికి చెందిన వర్మ మాట్లాడుతూ హై స్కూల్ రోడ్డు నిర్మించాలని, అండర్ పాస్ ను శుభ్రం చేయించాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ ఉపసర్పంచ్ చిట్టిబాబు, ఎండిఓ విశ్వనాథం వివిధ శాఖలకు చెందిన అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భూసారం, పిఎండిఎస్ పద్ధతులపై అవగాహన



- ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా అధిక దిగుబడి
- ఒమ్మంగి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఏవో అమృత

**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 23:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని ఒమ్మంగి గ్రామంలో మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దాపురం రైతు శిక్షణా కేంద్రం ఏడీఏ డి మాలకొండయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ, "మట్టిలో సేంద్రియ కర్బనం పెంచడం వలన భూసారం మెరుగవుతుంది. అనవసరంగా యూరియా వంటి నత్రజని ఎరువుల వాడకాన్ని తగ్గించాలని రైతులకు వివరించారు. పిఎండిఎస్ అనే ఆధునిక వ్యవసాయ విధానాన్ని చేపడితే, పంటల దిగుబడి పెరగడం ద్వారా రైతులకు ఆర్థికంగా మెరుగైన ఆదాయం లభించవచ్చునని వివరించారు. పచ్చిరొట్టు ఎరువుల వాడకాన్ని పెంచి నేల ఆరోగ్యాన్ని దూరదృష్టితో పరిరక్షించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత మాట్లాడుతూ, "పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రధానంగా రైతులలో సాంకేతిక అవగాహన పెంపొందించడం, భద్రమైన సాగు విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా నిర్వహించబడుతోందని తెలియజేశారు. రైతులు తమ పంట వివరాలను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని, తద్వారా భవిష్యత్తులో ప్రభుత్వం అందించే ప్రయోజనాలు పొందవచ్చునని సూచించారు. వరి సాగు చేసిన రైతులు పంట భీమా పొందాలంటే, ఎకరాకు?770 ప్రీమియం చెల్లించి, నవంబర్, డిసెంబర్లో సంభవించే తుపానులు, ప్రకృతి వైపరీత్యాలనుండి రక్షణ పొందవచ్చునని పేర్కొన్నారు. భీమా ప్రీమియం చెల్లించడానికి ఆగస్టు 15 చివరి తేది అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైతులకు వరి పొలాల గట్లపై కంది సాగు ప్రోత్సాహంనిమిత్తం కంది విత్తనాలు, అలాగే మినుముల మినీ కిట్లు పంపిణీ చేశారు. ఈ చర్యలు నేలకి పోషకత పెరిగే విధంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఒమ్మంగి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు కటకం సాయిగణేష్, యు మల్లిక, సొసైటీ ఛైర్మన్ సత్యంశెట్టి సీతారామ్, గ్రామ ప్రముఖులు సుంకర సోమరాజు, కొప్పన నాని, రామిశెట్టి మునసిబు, సొసైటీ సిబ్బంది, పకృతి వ్యవసాయ నిపుణులు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్య ఆహార ఉత్ప త్తులు ఆరోగ్యానికి ఎంతో మేలు



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 23:** మండల పరిధిలోని వక్కలంక గ్రామంలో జీవామృతం ఆవు మూత్రం, పేడతో తయారుచేసే ఘనజీవామృతాల తయారీ కేంద్రాన్ని ఏపీ సీ ఎన్ ఎఫ్ ఫ్లాట్స్ ను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సేద్య ఆహార ఉత్ప త్తులు ఆరోగ్యానికి ఎంతో మేలని అన్నారు. పురుగుమందుల వాడ కానికి ప్రత్యామ్నా యంగా జీవామృతం వేప కషాయా లను తయారు చేసిన వాటి ని వాడడం ద్వారా ఆరోగ్యవంతమైన ఉత్పత్తులను పొందవచ్చునన్నారు. ప్రకృతి ప్రకృతి వ్యవసాయం పురుగుమందులు మరియు రసాయన ఎరువులు ఉప యోగించకుండా నేల తన శక్తిని గరిష్టంగా వినియోగిం చేలా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన నాణ్యమైన పంటలను సమృద్ధిగా ఉత్పత్తి చేయడానికి ఒక ప్రకృతి సేద్య వ్యవసాయ పద్ధతి అన్నారు. స్థానికంగా జీవామృత కషాయాలను పెద్ద మొత్తంలో తయారు చేసి రైతులకు 2,5,10 లీటర్ల విక్రయిస్తున్న ఘనజీవా మృత కషాయ కేంద్రంలో ఉత్పత్తులు తయారీ విధానాలను ఆయన పరిశీలించారు. ఎనీ టైం కూరగాయలు ఆకుకూరలు పండించే విధానాలను పోస్ట్ మాన్సూన్ డైరెక్ట్ షోయింగ్ మిశ్రమ పంటల సాగు ద్వారా 40 రోజులలో పచ్చిరొట్ట ఏపుగా పెరిగి నేలలో దున్నిన యెడల మంచి ఎరువుగా తయారీ అయ్యి ప్రకృతి సేద్య పు సాగు చేసినట్లయితే ఆరోగ్యకరమైన సేంద్రియ ఉత్ప త్తులను ఆర్జించవచ్చునని ఆయన సూచించారు. ఆ దిశగా కూడా అభ్యుదయ రైతులు ముందుకు రావాలని ఆయ న కోరారు తద్వారా ఒకవై పు భూసారం మెరుగుపడు తుందని మరోవైపు ప్రజలకు ఆరోగ్య కరమైన సేంద్రియ ఉత్పత్తులు లభిస్తాయన్నా రు జిల్లా వ్యవసాయ అధి కారి బోసు బాబు ప్రసంగి స్తూ ప్రకృతి వ్యవసాయానికి ఉపయోగపడే సేంద్రియ ఎరువులు, ద్రావణాలు, కషాయాలను ఏ రైతుకు ఆ రైతు స్వయంగా తయారు చేసుకోవటం చాలా కష్టసా ధ్యమైన పని అని. నిన్నటి వరకు రసాయనిక వ్యవ సాయంలో వాడే ఎరువులు, పురుగుమందులు వంటి ఉత్పాదకాలన్నీటినీ కొని వినియోగించడానికి అల వాటు పడిన రైతులు ఇప్పుడు అన్నీ ఎవరికి వారు తయారు చేసుకోవటం కష్టమేనన్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా ప్రకృతి జీవామృత కేంద్రాలు స్థాపిం చబడడం శుభ పరిణామ మన్నారు. అందుకే ప్రకృతి సేద్యంలో వాడే ఘనజీ వామృతం, జీవామృతం వంటి అన్ని రకాల ఉత్పాద కాలను తయారు చేసి జీవామృత కేంద్రాలు విరివిగా స్థాపిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు చినబాబు వ్యవసాయ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాహసం చేసి రక్షించడమే మా కర్తవ్యం.. ఇన్స్పెక్టర్ రిషి ప్రకాష్



**ఎటపాక, పెన్ పవర్,జూలై 23ట** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల తరగతి గదిలో టెన్త్ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ విజయవాడ బృందాలు విద్యార్థులకు విపత్తులు వచ్చినప్పుడు ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు, వివరాలకు వెళితే... జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు చింతూరు డివిజన్ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ ఆధ్వర్యంలో టెన్త్ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ విజయవాడ బృందాలు చింతూరు, విఆర్.పురం కూనవరం, ఎటపాక మండలాలలో జూలై 18 నుంచి జూలై 24 వరకు ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి ముంపుకు గురవుతున్న గ్రామాలను సందర్శించారు, ఇందులో భాగంగా బుధవారం తోటపల్లి ,నెల్లిపాక ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో విపత్తులు సంభవించినప్పుడు ఏ విధంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అనే అంశాన్ని పాఠశాల విద్యార్థులకు గ్రామస్తులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని టెన్త్ బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్ రీషి ప్రకాష్ మెటాలియన్ బృందం వారు డెమో క్లాసులను నిర్వహించారు, డెమో క్లాసులలో పాఠశాల విద్యార్థులు గ్యాస్ లీకేజీ అయినప్పుడు విద్యార్థులు తొందరపడకుండా భయపడకుండా తడి క్లాత్ గాని, తడి గోనె బస్తా గాని, ప్లాస్టిక్ బకెట్ తో గ్యాస్ బండ నుంచి వస్తున్న మంటలను చేకచక్యంగా ఆపే విధానాన్ని విద్యార్థులకు డెమో రూపంలో చూపించారు, గోదావరి వరదలలో కొట్టుకుపోతున్న వ్యక్తులను ఏ విధంగా రక్షించాలి, అనే విషయాన్ని కళ్లకు కట్టినట్లు క్షుణ్ణంగా వివరించారు, విపత్కర పరిస్థితుల్లో సాహసం చేసి రక్షించే విధంగా విద్యార్థులు తరిఫీదు పొందాలని అదేవిధంగా భవిష్యత్తులో మీరందరూ ఉన్నతమైన చదువులు చదివి ఉద్యోగాలు తెచ్చుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎటపాక మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పుట్టి .రమేష్ బాబు, సర్పంచ్ కొరస కోర్సా . భద్రమ్మ , వీఆర్వో వెంకటరమణ, వీఆర్ఏ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి భద్రతా ప్రమాణాలు పాటించాలి

### గంగవరం ఎస్సై వెంకటేష్



**పెన్ పవర్ జులై 23:** వాహనదారులు తప్పనిసరిగా రహదారి భద్రతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాలని గంగవరం ఎస్ఐ వెంకటేష్ సూచించారు. బుధవారం మండలంలోని బయ్యనపల్లి జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నిబంధనలను ఉల్లంఘించే వాహనదారులకు అపరాధ రుసుములు విధించక తప్పదన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు డ్రైవింగ్ ఇవ్వద్దని సూచించారు. ఆయన వెంట గంగవరం పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ప్రతిరోజూ ఓ గ్రామంలో... ప్రజల్లో చైతన్యం: జడ్డంగి ఎస్సై చిన్నబాబు

### బలిజపాడులో అవగాహన కార్యక్రమం




**రాజవొమ్మంగి, పెన్ పవర్ జులై 23:** జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎస్సై చిన్నబాబు ప్రతిరోజూ ఏదో ఒక గ్రామాన్ని సందర్శిస్తూ, అక్కడి ప్రజల్లో చెయ్యకూడని పనుల పట్ల అవగాహన కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో బలిజపాడు గ్రామంలో ఈ రోజు నిర్వహించిన అవగాహన సదస్సులో మత్తు పదార్థాల వినియోగం, పోక్సో చట్టం, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, నకిలీ ఉద్యోగ మోసాలు వంటి అంశాలపై వివరంగా తెలియజేశారు. గ్రామస్థులు ఆసక్తిగా పాల్గొన్నారు.

# కాకినాడలో డ్రంక్ అండ్ డ్రైవ్‌పై భారీ చర్యలు

## 27 కేసులు నమోదు, 12 మందికి జైలు శిక్ష

**కాకినాడ, పెన్ పవర్,జూలై 23:** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా కాకినాడ పోలీసు విభాగం చేపట్టిన చర్యల్లో భాగంగా, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై కఠినంగావ్యవహరించారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు, కాకినాడ ఎస్ డి పి ఓ దేవరాజ్ మనీష్ పాటిల్ పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ 1, 2 పరిధిలో ఈ తనిఖీలు చేపట్టారు.ఈ చర్యల్లో భాగంగా త్రాగి వాహనం నడిపిన 27 మందిపై కేసులు నమోదు చేశారు. వీటిలో: ట్రాఫిక్ 1 పిఎస్ పరిధిలో %–% 14 కేసులు,ట్రాఫిక్ –2 పిఎస్ పరిధిలో %–% 13 కేసులు, మొత్తం కేసులు %–% 27 నమోదయ్యాయి.కోర్టు శిక్షలు వివరాలు:ఈ కేసులను కాకినాడ ఐదవ ఏజేయఫ్ సీఎం కోర్టు న్యాయమూర్తి ఎస్.కె షరీన్ విచారించి, దిగువ విధంగా శిక్షలు విధించారు:12 మందికి జైలు శిక్ష: 11 మందికి 5 రోజుల చొప్పున జైలు శిక్ష,1 వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష,15 మందికి జరిమానా: ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున జరిమానా,మొత్తం జరిమానా రూ.1,50,000 కఠిన చర్యల ద్వారా బోధ కలిగించాలన్న ఉద్దేశం:ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసు అధికారులు మాట్లాడుతూ, "తాగి వాహనం నడపడం వల్ల మాత్రమే ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజల ప్రాణభద్రత కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై సున్నితంగా కాకుండా కఠినంగా వ్యవహరిస్తామని" తెలిపారు. అలాగే, ఇలాంటి చర్యల ద్వారా ప్రజలకు బోధ కలిగేలా చర్యలు కొనసాగుతాయని చెప్పారు.



# గత ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం

## జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు వెల్లడి

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 23:** గత ఐదేళ్లలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో అభివృద్ధి శూన్యమైన జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు వ్యాఖ్యానించారు. తాడేపల్లిగూడెం మండలం మారంపల్లిలో బుధవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రామసభ జరిగింది. ఈ సభలో ఆంజనేయులు మాట్లాడుతూ గత ఐదేళ్లలో గ్రామాల్లో రోడ్లు వేయలేదని చెప్పారు. ప్రజలు రోడ్లు వేయాలని అడిగితే ఏవో మాటలు చెప్పి తప్పించుకున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీనివాస్ తన సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు. గత పాలకులు కల్లబొళ్ళు మాటలు చెప్పి కమీషన్లు దండుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యే బొలిశెట్టి వంటి నాయకుడిని ప్రజలు గుర్తించాలని కోరారు. ప్రతిపక్ష నాయకులు ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ లాంటి వ్యక్తి దొరకడం తాడేపల్లిగూడెం నియోజకవర్గం ప్రజల అదృష్టమని ఆయన వ్యాఖ్యానించారు.



# కొత్తపేటలో 'టీబీ ముక్త భారత్'

**కొత్తపేట, పెన్ పవర్, జూలై23:** భారత్‌లో ట్యూబర్క్యులోసిస్ (టీబీ) వ్యాధి నిర్మూలన కోసం కేంద్రం ఆవిష్కరించిన "టీబీ ముక్త భారత్" కార్యక్రమం బుధవారం అవిడి పి.హెఛ్.సి వైద్యులు ఘనంగా నిర్వహించారు.కొత్తపేట సచివాలయం 1వ ఏరియాలో జరిగిన ఈకార్యక్రమానికి కొత్తపేట గ్రామపంచాయతీ సర్పంచ్ బూసి జయలక్ష్మి,వైస్ సర్పంచ్ విళ్ల వీరా మారుతీ ప్రసాద్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా ప్రజలు ఆసక్తికరంగా పాల్గొన్నారని, వారికి వైద్యులు,టీబీ నిర్ధారణ పరీక్షలు,ప్రజలకు ఫ్రీ స్క్రీనింగ్, చికిత్ససెషన్లు, టీబీ తక్షణ చికిత్స కోసం రిజిస్ట్రేషన్లు చేశారని,చికిత్సాత్మక సలహాలు అందించబడ్డాయని అన్నారు,అదేవిధంగా టీబీ వ్యాధి నిర్మూలనలో గ్రామస్థాయి ఉద్యోగులు సేవలను ప్రశంసించారు.వీరా మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాద లక్షణాలు, వేరే ఏదైనా అనుమానంవస్తే వెంటనే దగ్గరలో ఉన్న పి.హెఛ్.సిని సంప్రదించాలని అని సూచించారు.ఈకార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,భయ్యే రాంబాబు,బండి రాజు,పాలంగి శ్రీనివాస్,పాలంగి ఆశీర్వాదం,పల్లి కృపవరం,వైద్యఅధికారులు,
సచివాలయం 1వ ఏరియా సిబ్బంది పాల్గొన్నారు.

# పి-4 సర్వేకు శిక్షణ

## బంగారు కుటుంబాల దిశగా ఆచంట ముందడుగు



**పెనుమంట్ర, పెన్ పవర్, జూలై 23:** పేదరికం లేని సమాజం దిశగా ప్రభుత్వం చేపట్టిన పీ-4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్) కార్యక్రమానికి సంబంధించి నీడ్ అసెస్మెంట్ సర్వేపై ఆచంట మండలంలోని సచివాలయ సిబ్బందికి బుధవారం ప్రత్యేక శిక్షణ ఎంపిడిఓ బి. కృష్ణ మోహన్ నేతృత్వంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ త్రాగునీరు, గ్యాస్, విద్యుత్, ఆదాయం, బ్యాంక్ ఖాతా లేని కుటుంబాలను బంగారు కుటుంబలుగా గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించడమే ఈ సర్వే ఉద్దేశమన్నారు.ప్రతి ఇంటికీ వెళ్లి వారి అవసరాలను అర్థం చేసుకుని, ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలి. ఈ సర్వేను మూడు రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. యాప్ ద్వారా సర్వే ఎలా చేయాలో ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దుర్గా ప్రసాద్, సిబ్బంది భాగ్యశ్రీ, దీపిక, శ్వేత, మల్లిక, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ రూఫ్ టాప్ సిస్టం ద్వారా విద్యుత్ ఆదా

## పీఎం సూర్యఘర్ పథకం వైపు ఆకర్షితులవ్వాలి: కమిషనర్ టీవీ రంగారావు



**మండపేట. పెన్ పవర్.జూలై 23:** పెరిగిపోతున్న విద్యుత్ ఖర్చులను తగ్గించుకునేందుకు పట్టణ ప్రజ లంతా పీఎం సూర్య ఘర్ పథకం వైపు ఆకర్షితులవ్వాలని మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు కోరారు. సోలార్ రూఫ్ టాప్ సిస్టం ద్వారా గణనీయంగా విద్యుత్ ఆదా అవుతుందని తెలియజేశారు. అందుచేత కేంద్ర ప్రభుత్వం రాయితీపై అందించే పీఎం సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ సిస్టంను అమర్చుకుంటే విద్యుత్ ఖర్చులు తగ్గుతాయని ఆయన వివరించారు. ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మున్సిపల్ కార్యాలయంలో అధికారులు సచివాల య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనపై ప్రజలకు వివరించాలని ఆయన ఆదేశించారు. ఈ పథకం ప్రయోజనాలు కలిగే లాభాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి పథకం వైపు ఆకర్షింపచేయాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ రంగారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఈ పథకంపై సిబ్బంది విస్తృత ప్రచారం కల్పించి ప్రజలకు మేలు చేయాలన్నారు. ప్రభుత్వం రాయితీని, తక్కువ వడ్డీతో బ్యాంకర్లు అందిస్తున్న రుణాల కోసం కూడా తెలియజేయాలన్నారు. వార్డుల్లోని ప్రతీ ఇంటిని సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించాలని, సౌరశక్తిని ఉపయోగించే దిశగా చైతన్యం తీసుకురావాలని మెప్మా ఆర్పీలకు చెప్పారు. సమావేశంలో డిఈ కే శ్రీనివాస్, ఏఈలు పవన్ కుమార్, అనూష లక్ష్మి, ఆర్ ఐ ఏజేఎన్ శ్రీనివాస్, మెప్మా ఆర్పీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# చంద్రబాబును కలిసిన షెడ్యూల్ ట్రైబల్ కమిషన్ చైర్మన్

వై రామవరం, పెన్ పవర్,జూలై 23: ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ ట్రైబల్ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారని గిరిజన సంఘం నాయకులు తెలిపారు. గిరిజన ప్రాంతంలో పలు సమస్యలు ఉన్నాయని పోలవరం నిర్వాసితుల పునరావసం, శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం అల్లూరి సీతారామరాజు జిల్లాలలో వర్షాకాలంలో వాగులు గడ్డలు సెలయేర్లు స్థాయిని మించి ప్రవహిస్తుంటాయని తెలిపారు. వీటి వల్ల రవాణా వ్యవస్థ స్తంభించి పోతుందని గిరిజనులు తీవ్ర అ వస్థలు ఎదుర్కొంటున్నారని వెంటనే కనెక్టివిటీ రోడ్లను మంజూరు చేయాలని కోరారు అన్నారు. రోడ్ల అనుసంధానం వల్ల గిరిజనులలో అవస్థలు ఎదుర్కొంటున్న డోలిమోతల నుండి విముక్తి లభిస్తుందని లిఖితపూర్వకంగా తెలియజేయడం జరిగిందన్నారు. పై సమస్యలపై సీఎం చంద్రబాబుతో చర్చించడం జరిగిందని తెలిపారు. సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.




# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం: ఎంపీడీవో కుమార్ బాబు

**చిన్న శంకర్లపూడిలో పీ4 అవగాహన సదస్సు**

**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 23:** పేదరిక నిర్మూలనకు కేంద్రంగా సామాజిక అభివృద్ధిని సాధించాలన్న దృష్టితో ప్రభుత్వం ప్రవేశపెట్టిన "పీ4" కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్ బాబు సూచించారు. ప్రత్తిపాడు మండలంలోని చిన్న శంకర్లపూడి గ్రామంలో సర్పంచ్ ఏపూరి రామారావు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఎంపీడీవో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పేదరికంలో ఉన్న కుటుంబ ాలను గుర్తించి వారికి ఆర్థిక, మౌలిక, సామాజిక సదుపాయాలు అందించడమే పీ4 ప్రణాళిక లక్ష్యమన్నారు. గ్రామంలోని 214 పేద కుటుంబా లను గుర్తించాలన్న ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే ద్వారా అనేక గ్రామీణ కుటుంబాలకు జీవన ప్రమాణాలు మెరుగయ్యే అవకాశముందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, మాజీ ఎంపీటీసీ మిరియాల శ్రీను మాట్లాడుతూ, గ్రామానికి కేటాయించిన ఇళ్ల స్థలాలు ప్రస్తుతం నివాసానికి అనుకూలంగా లేకపోవడం వల్ల ఉపయోగించలేని పరిస్థితి నెలకొందన్నారు. కొత్తగా సరైన స్థలంలో పేదలకు మళ్లీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామంలోని తాగునీటి సమస్య, రహదారి అభివృద్ధి, ప్రధాన రహదారికి అనుబంధంగా డ్రైనేజీ నిర్మాణం, స్మశాన వాటికకు ప్రహరీ నిర్మాణం వంటి ప్రధాన అవసరాలను వినతిపత్రంగా అధికారులకు అందజేశారు. ఈ సదస్సులో డిప్యూటీ ఎంపీడీవో కాశీ విశ్వనాథ్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు బి. వీరబాబు, సిహెచ్. వేణుగోపాల్, గంగ భవాని, పంచాయతీ సిబ్బంది కస్తూరి తేజ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# "నా భర్త సంపూర్ణ ఆరోగ్యంతో త్వరలోనే ప్రజల్లోకి వస్తారు"



## ముద్రగడ పద్మనాభం సతీమణి పద్మావతి



**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 23:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో వెలసిన అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం జరిగిన పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రి, వైసీపీ పీఏసీ సభ్యుడు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడాలని ప్రత్యేక హోమం నిర్వహించారు. ఈ హోమంలో ఆయన సతీమణి పద్మావతి పాల్గొని, దేవునికి పూజలు చేశారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన పద్మావతి, "నా భర్త ప్రస్తుతం హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్యం నిలకడగా ఉంది. త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల్లోకి వస్తారు" అని స్పష్టంగా పేర్కొన్నారు. ముద్రగడ ఆరోగ్యంపై ఇటీవల సోషల్ మీడియాలో పలు ఊహాగానాలు ప్రచారంలోకి వచ్చిన నేపథ్యంలో, ఆయన కుటుంబ సభ్యురాలిగా పద్మావతి ఈ ప్రకటన చేయడం గమనార్హం. "ప్రజల ఆశీర్వాదాలు, దేవుడి కృపతో ముద్రగడ త్వరలోనే పూర్తిగా కోలుకుంటారని, మా కుటుంబాన్ని ప్రేమతో ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ పూజా కార్యక్రమాన్ని వైసీపీ నేత దాడిశెట్టి నూకపతి ఆధ్వర్యంలో నిర్వహించగా, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా హోమం, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనేకమంది స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు హాజరయ్యారు. ముఖ్యంగా ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొల్లపల్లి కాశీ విశ్వనాథ్, వైసీపీ ఎస్సీ సెల్ కన్వీనర్ గుడాల వెంకటరత్నం, మండల కన్వీనర్ రామశెట్టి నాని, చలంకూరి నీలం తదితరులు హాజరయ్యారు.

# సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తా

## రైతులకు మెరుగైన సేవలు, సౌకర్యాలు అందిస్తా...

## అధ్యక్షులు ముదునూరి, రామభద్ర రాజు



**ఆత్రేయపురం,పెన్ పవర్ జూలై 23:** ఆత్రేయపురం సహకార సంఘం అధ్యక్షులుగా ముదునూరి రామభద్రరాజు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన భారీ ఊరేగింపుతో సొసైటీ కార్యాలయానికి చేరుకున్నారు. వాడపల్లి దేవస్థానం కాబోయే చైర్మన్, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు ఇంటి వద్ద నుంచి భారీ ఊరేగింపుగా బయలుదేరి మార్గమధ్యంలో అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహానికి పూలమాలలు సమర్పించి పలువురు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సొసైటీ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ముదునూరి రామభద్రరాజుతో పాటు సభ్యులుగా కాకి లేటి వెంకట్రావు, కట్టా అనురామ్ లు ప్రమాణస్వీకారం చేశారు.

కార్యక్రమంలో ముదునూరి రామభద్రరాజు మాట్లాడుతూ.. "సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తాను. రైతులకు మెరుగైన సేవలు, సౌకర్యాలు అందించేందుకు నిష్టతో పని చేస్తాను"అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు కరుటూరి నరసింహారావు, మండల టీడీపీ అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు (బాబు), రాష్ట్ర టి.ఎన్.టి.యూ.సి. కార్యనిర్వాహక కార్యదర్శి ముళ్ళపూడి భాస్కరరావు, మాజీ ఎంపీపీ పి.యస్. రాజు, వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ తోటకూర సుబ్బరాజు, మద్దూరు సుబ్బారావు, మెర్ల రాము, జజ్జవరపు శ్రీహరి, దండు సీతారామరాజు, దొడ్డపునేని త్రినాథ్ తదితర నాయకులు పాల్గొన్నారు. రైతులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.



# అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా

## ఎస్ఐ లక్ష్మికాంతం హెచ్చరిక.. ప్రత్తిపాడు లాడ్జిల్లో ఆకస్మిక తనిఖీలు

**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 23 :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు లాడ్జిల్లో ఎస్సై ఎస్ లక్ష్మికాంతం ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎస్పీ జి. బిందు మాధవ్ సూచనలతో, పెద్దాపురం డీఎస్పీ డి. శ్రీహరి రాజు ఆదేశాల మేరకు, సీఐ బిఎస్ అప్పారావు పర్యవేక్షణలో ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, అసాంఘిక కార్యకలాపాలు, చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవడమే తమ లక్ష్యమని, ప్రతి లాడ్జిలోని గదిని పరిశీలించినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో బస చేసిన ప్రయాణికుల వివరాలను సేకరించి, గుర్తింపు పత్రాల ఆధారంగా వారి వివరాలను ధృవీకరించారు. లాడ్జి యజమానులకు ఆమె పలు సూచనలు చేశారు. ప్రతి బసదారుడి వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ఆధార్ కార్డు లాంటి గుర్తింపు పత్రాలు తప్పనిసరిగా తీసుకోవాలి. సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని స్పష్టంగా తెలిపారు. "మద్యం సేవించినవారికి, మైనర్లకు, లవర్స్‌కు గదులు ఇవ్వడంపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. లాడ్జీలు చట్ట విరుద్ధ కార్యకలాపాలకు వేదికలు కావడానికి అధికార యంత్రాంగం అవకాశం ఇవ్వదని ఎస్ఐ ఎస్ లక్ష్మికాంతం హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడమే కాక, లాడ్జీల నిర్వహణలో పారదర్శకత ఉండేలా చేయడం లక్ష్యంగా ఉన్నట్లు ఆమె తెలిపారు.



# పారదర్శకంగా అసెస్మెంట్లు నమోదు చేయాలి

## ఎంపీడీవో రాజు

ఆలమూరు, పెన్ పవర్,జూలై 23: స్వర్ణ పంచాయితీల ద్వారా అన్ని రకాల అసెస్మెంట్ లు పారదర్శకంగా ఆన్లైన్ నమోదు చేయాలని ఎంపీడీవో ఏ.రాజు అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని పంచాయతీలో జరుగుతున్న నమోదులను క్షుణ్ణంగా ఆయన పరిశీలించారు. అలాగే కంప్యూటర్ ఆపరేటర్లను జరిగిన, జరగబోయే నమోదులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెస్మెంట్లు, పన్నులు, ఇంటి అడ్రస్ లు, వారి పేర్లు నమోదుల విషయంలో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే అనధికార లే అవుట్ల జోలికి పోవద్దని కార్యదర్శులకు ఆదేశించారు. అలాగే స్వర్ణ పంచాయతీని ప్రణాళిక బద్దంగా నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు.



# నిర్వాసితుల పక్షాన బలంగా నిలుస్తున్న చిట్టిబాబు

## పునరావాసాన్ని వేగవంతం చేయండి: బీజేపీ డిమాండ్

చింతూరు, పెన్ పవర్, జూలై 23: పోలవరం ప్రాజెక్టు కారణంగా తమ గ్రామాలు కోల్పోయిన 41.15 కాంటూరులోని 36 గ్రామాల ప్రజలకు ఇప్పటికీ సరైన పునరావాసం అందకపోవడాన్ని తీవ్రంగా తప్పుపడుతూ, బీజేపీ సీనియర్ నాయకుడు డీవీఎస్ రమణ రెడ్డి (చిట్టిబాబు) ముందడుగు వేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.2200 కోట్లు కేటాయించినా, రాష్ట్ర, జిల్లా అధికారులు ఆ నిధులను వినియోగించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. చింతూరు ఐటిడిఏ కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు చిట్టిబాబు, పాయం వెంకయ్య, మండల అధ్యక్షుడు కట్టం ముత్తయ్య కలిసి అధికారికి వినతిపత్రం అందజేశారు. కేంద్రం తన బాధ్యతను నిర్వర్తించింది. నిధులు ఇచ్చింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చర్యలపై నిశ్చలంగా ఉంది, అని చిట్టిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు ప్రారంభమయ్యే సమయంలో ప్రజలు పునరావాసం లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేకంగా పుంపు గ్రామాల పరిస్థితి దయనీయంగా మారింది. ఇలాంటి సమయంలో నిద్రలో ఉన్న అధికారులను మేల్కొలిపేందుకు పోరాటానికి సిద్ధమవుతాం అని ఆయన హెచ్చరించారు. భూములు కోల్పోయిన ప్రతి కుటుంబానికి భూమి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నది కేంద్ర ఉద్దేశమని, తక్షణమే పునరావాస ప్రక్రియ వేగవంతం చేయాలని చిట్టిబాబు డిమాండ్ చేశారు. ప్రజల బాధల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదు. కేంద్రం ఇచ్చిన నిధులు ప్రజలకు న్యాయం జరగేట్లు వినియోగించాలి. లేకపోతే బీజేపీ ఉద్యమాన్ని ముమ్మరం చేస్తుంది, అని ఆయన స్పష్టం చేశారు.



# మండల స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

## వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ తమ్మన పిలుపు

ఆలమూరు, పెన్ పవర్, జూలై 23: ఆలమూరులోని శ్రీవినాయక కన్వెషన్లో ఈనెల 26న నిర్వహించబోయే వైఎస్సార్సీసీపీ మండల స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు పిలుపునిచ్చారు. స్థానిక కన్వెషన్ హాలులో గ్రామ కమిటీ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సమావేశానికి ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 26న నిర్వహించనున్న పార్టీ సమావేశానికి అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలపునిచ్చారు. ఈసందర్బంగా గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకోవడంతో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయిలో పార్టీ పదవులు పొందిన నాయకులను ఘనంగా సత్కరించనున్నట్లు మండల కన్వీనర్ తమ్మన తెలిపారు. అలాగే ఏడాది కాలంలో అధికార కూటమి పార్టీ పాలన పరంగా విఫలమైన తీరును ప్రజలకు వివరించేందుకు పార్టీ శ్రేణులందరూ సమాయత్తం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ మండలస్థాయి సమావేశానికి మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, జిల్లా పరిశీలకులు జక్కంపూడి విజయ లక్ష్మి పాల్గొంటారన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు యనమదల నాగేశ్వరరావు, నామాల శ్రీనివాసు, నాంద్ర నాగమోహన్‌రెడ్డి, నాతి కుమార్‌రాజా, గుణ్ణం రాంబాబు, కోలా నాని, నాయుడు ప్రసాద్, చామకూరి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లోకి వెళ్ళండి... హామీల అమలుపై ప్రశ్నించండి

వైసీపీ పట్టణ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి కొట్టు



తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 23: ప్రజలుకి వెళ్ళండి... కూటమి నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు పై ప్రశ్నించండి అని మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక గుణ్ణం ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వైసిపి పట్టణ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత పలువురు నాయకులు కార్యకర్తలు మాట్లాడారు. అనంతరం కొట్టు మాట్లాడుతూ జనాకర్షణ కలిగిన నాయకుడు జగన్ అన్నారు. కరోనా సమయంలో లక్షలాది కుటుంబాలను అప్పటి ముఖ్య మంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ఆదుకున్నారని అనేక ప్రాణాలు కాపాడారని చెప్పారు. తాడేపల్లిగూడెంలో డెవలప్మెంట్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా మునిసిపాలిటీలో కూడా వివిధ పేర్లతో కలెక్షన్ చేస్తున్నారని వివరించారు. కోడిపందాలు జూదం విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారని తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో జూద క్రీడలు నిర్వహిస్తున్న పోలీస్ శాఖకు తెలియడం లేదా అని ప్రశ్నించారు. వి చ్చలవిడిగా మద్యం అమ్మడు అవుతున్న ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం ప్రద ర్శిస్తుందని విమర్శించారు. పోలీస్ ఎక్సైజ్ శాఖలకు ఇవి కనిపించడం లేదా అన్నారు. ఇవన్నీ గమనించానని దీంతో నియోజకవర్గంలో భూ సమస్యలు పరిష్కరించడానికి ఆర్డీవో కార్యాలయాన్ని శాంతి భద్రతలు అదుపులో ఉంచడానికి డిఎస్పీ కార్యాలయాన్ని మంజూరు చేసి అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అంతే కాకుండా జిల్లా కోర్టును కూడా తాడేపల్లిగూడెంలో తాను ఏర్పాటు చేయించానని చెప్పారు. ప్రస్తుతం తాడేపల్లిగూడెంలో శాంతి భద్రతలు లేవని, హత్యలు పెరిగిపోతున్నాయని వివరించారు. ప్రజలను మోసం చేయడానికి సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారని విమర్శించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండదండలు ఉంటాయని కొట్టు హామీ ఇచ్చారు. వైయస్సార్ కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ కల్పించే విషయమై పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2004 లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తాడేపల్లిగూడెంలో అభివృద్ధి అంటే ఏంటో నిరూపించామని చెప్పారు. ఎడ్యుకేషన్ హబ్ గా మార్చానని తెలిపారు. ట్రాఫిక్ సమస్య లేకుండా రెండు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించానని చెప్పారు. అంతేకాకుండా తాడేపల్లిగూడెంలో హార్టికల్చర్ యూనివర్సిటీని తాను మంజూరు చేయించి నిర్మించాలని కొట్టు చెప్పుకొచ్చారు. మీ సమావేశానికి వైసీపీ పట్టణ అధ్యక్షుడు కొలుకులూరి ధర్మరాజు, నాయకులు కర్రీ భాస్కర్ రావు, సంపత్ కుమార్, బండారు నాగు, భాస్కర్ రెడ్డి, పెంటపాడు వైసిపి అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్, రూరల్ మండల అధ్యక్షుడు జడ్డు హరిబాబు, పట్నంలోని వార్డులకు చెందిన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

## వైసీపీ పాలనే ప్రజల ఆకాంక్ష : మురళి రాజు ఘాటు వ్యాఖ్యలు





ప్రత్తిపాడు, పెన్ పవర్, జూలై 23: ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజలకు వాస్తవ లబ్ధి కలిగించేలా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా దిగజారిపోయిందని నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి రాజు తీవ్రంగా విమర్శించారు. ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన మురళి రాజు, పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండల వైసీపీ కార్యాలయంలో జరిగిన "బాబు షూరిటీ – మోసం గ్యారంటీ" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి వైసీపీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు, పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మురళి రాజు మాట్లాడుతూ, "ఇప్పటికీ కూటమి ప్రభుత్వం ముళ్ల దారిలో నడుస్తోంది. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ప్రజలకు అబద్ధాలనే ఆసరాగా చూపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ విద్య, వైద్యం, పింఛన్లు, దళితుల సంక్షేమం వంటి కీలక అంశాల్లో సరైన పురోగతి కనిపించకపోవడంతో ప్రజల్లో ఆవేదన పెరిగిందని అన్నారు. అందుకే ప్రజల్లో మళ్లీ వైసీపీ ప్రభుత్వమే కావాలన్న ఆశ పునరుద్ధానమవుతోందని తెలిపారు. "వైసీపీ కార్యకర్తలు ఏమాత్రం అధైర్య పడకండి, రాష్ట్రంలో పరిస్థితులు మళ్లీ మనకు అనుకూలంగానే మారతాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జ్ గుడాల హరి గోపాల్, ఎమ్మెల్సీ కవూరు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కుమార దత్తాత్రేయ వర్మ, వైసీపీ సీనియర్ నేత గుణ్ణం నాగబాబు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ, యలమంచిలి మండల కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్, పొత్తూరి బుచ్చి రాజు, ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మి రవి, జడ్పీటీసీ నడపన గోవిందరాజులు నాయుడు, గుంటూరి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వాసంశెట్టి సుభాష్ ఉండూరు శివాలయంలో ప్రత్యేక పూజలు

రామచంద్రపురం,పెన్ పవర్ జూలై 23: మాస శివరాత్రిని పురస్కరించుకుని ఉండూరు గ్రామంలోని ప్రసిద్ధ శివాలయంలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివునికి అత్యంత ప్రీతికరమైన మాస శివరాత్రి రోజున ఆలయంలో శ్రద్ధాభక్తులతో పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ గారితో పాటు, ఆర్యవటం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) చైర్మన్ కోట తాతబ్బాయి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెంకే అప్పారావు, మంత్రి యొక్క వ్యక్తిగత సిబ్బంది, పలువురు శివభక్తులు పాల్గొన్నారు. పూజ అనంతరం మంత్రి శివుడి ఆశీస్సులు తీసుకుంటూ ప్రజల శాంతి, సౌభాగ్యం, రాష్ట్ర ప్రగతికి ప్రార్థనలు చేశారు. గ్రామస్థులతో మమేకమై పలు అభివృద్ధి అంశాలపై కూడా స్వల్పంగా చర్చించినట్లు సమాచారం. శివాలయంలో జరిగిన పూజా కార్యక్రమానికి భక్తులు ఉత్సాహభరితంగా పాల్గొని ఎంతో ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.



# పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



## ఏ ఓ, నాగం సుధామాధురి



కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 23: పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని, వ్యవసాయ శాఖ అధికారులు ఇచ్చే సలహాలు,సూచనలు పాటించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడమే కాకుండా, ఆరోగ్యవంతమైన పంటలు పండించాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి రైతులకు పిలుపునిచ్చారు. బుధవారం కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు పలు సలహాలు,సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా సుధామాధురి మాట్లాడుతూ దమ్ములో చేపట్టవలసిన ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. నాట్లువేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు రైతులకు సూచించారు. కౌలు రైతులు కౌలు కార్డులు తీసుకోవడమే కాకుండా, క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ, దివ్యశ్రీ మాట్లాడుతూ హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు సబ్సిడీ వివరాలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి సురేష్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు రమ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

# గుంతలపడ్డ రోడ్లపై ప్రయాణం సాగేదెలా..

ఎటపాక ,పెన్ పవర్, జూలై 23: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల కేంద్రంలో గుంతలు పడ్డ రోడ్లు దర్శనమిస్తున్నాయి, తెలంగాణ రాష్ట్రం భద్రాచలం నుంచి చర్ల వైపు వెళ్లే రాష్ట్రీయ రహదారి నిత్యం భారీ వాహనాలతో రవాణా జరుగుతుంది, ఇసుక రవాణా లారీలు నిత్యం వందల సంఖ్యలో తిరగడంతో ఇటీవల కాలంలో ఆంధ్ర ప్రాంతమైన ఎటపాక గ్రామం నుంచి కన్నాయిగూడెం గ్రామం వరకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం గుంతలు పడ్డ రోడ్లను మరమ్మత్తులు చేసి వాహనదారులకు ఇబ్బంది కలవకుండా చేసిన మాట విధితమే, కానీ అవే రోడ్లు మరల గుంతలు పడటంతో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు ఏమైనా పాటించలేదా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ గుంతల పడ్డ రోడ్లపై ప్రయాణం ఎలా సాగుతోంది...? సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్ల మరమ్మతులు చేపించాలని వాహనదారులు కోరుతున్నారు.







# ప్రజారంజక పాలనకు కూటమి ప్రభుత్వం బాటలు వేస్తోంది

## గర్భిణీ స్త్రీలకు సీమంతం... చెక్కుల పంపిణీ..: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**కాకినాడ పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్,జూలై 23:** రాష్ట్రంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్న దని, ఇచ్చిన ప్రతి హామీ అమలు దిశగా అడుగులు వేస్తున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కాకినాడలో జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.స్థానిక 39వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమాన్ని శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో, మాజీ కార్పొరేటర్ మల్లిపూడి నాగ దీపిక వీరేంద్ర కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పేరా బత్తుల రాజశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు దేశంశెట్టి లక్ష్మీనారా యణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.ప్రజల మధ్యకి మంత్రి %-% సంక్షేమ పథకాలపై అవగాహనడివిజన్‌లో పర్యటించిన మంత్రి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లి కి వందనం, ఉచిత గ్యాస్, పెన్షన్ పెంపు, తదితర పథకాలపై స్థానికులకు వివరాలు ఇచ్చారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటూ, అడుగడుగునా పూల వర్షంతో ప్రజల అభినంద నలు అందుకున్నారు. గర్భిణీ స్త్రీలకు సీమంతం.. చెక్కుల పంపిణీ,ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతం నిర్వహించబడింది. వారికి పౌష్టికాహార కిట్లు అందించా రు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.7 లక్షల చెక్కులు బాధితులకు అందజేశారు.సీఎం చిత్రపటానికి పాలాభి షేకం.మోటార్ లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి మంత్రి మండిపల్లి, ఎమ్మెల్యే కొండబాబు చేతుల మీదుగా పాలాభిషేకం నిర్వహించారు.

### వైసీపీ పాలనపై విమర్శలు..

### స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపు

మంత్రి రాంప్రసాద్ మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు భయాందోళనలో జీవించారని, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ప్రజల పక్షాన సంక్షేమ పాలన కొనసాగిస్తున్న దన్నారు. రాబోయే ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆటో కార్మికులకు ఉపశమన చర్యలు మొదలవుతున్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. వనమాడి కొండబాబు మాట్లాడుతూ, గత ప్రభుత్వం గంజాయి నియంత్రణలో విఫలమైందని, నేడు కాకినాడలో పూర్తిగా అదుపులోకి తెచ్చామని అన్నారు. గత పాలకులు ప్రజల మధ్యకి రాకుండా పాలన సాగించారని, నేడు ప్రజల సమస్యలపై నేరుగా స్పందనతో పునాదులు వేస్తున్నామని తెలిపారు.పాల్గొన్నవారు మల్లిపూడి వీరు, సుంకర పావని తిరుమల కుమార్, తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, ఏవిడి మెంటారావు, ఎండి ఖాన్, ఎస్.కె రహీమ్, ఒమ్మి బాలాజీ, పలివేల రవి అనంత కుమార్, కొల్లాబత్తుల అప్పారావు, చింతలపూడి రవి, చింతా పేర్రాజు, పెనుపోతు రాము, పెనుపోతు జీవరత్నం, తుమ్మల సునీత, దాసరి శ్రీను, ముత్యం, అల్లం రాజు, ఎలుపే శ్రీనివాస్, మట్ట చిన్ని, పట్టా ధనలక్ష్మి, పాలెపు రాజు, ఓలేటి పాండురంగ, బలసాడి శ్రీను, చొక్కా నానాజీ, రాముడు, వెలుగుబంటి రమణ, కాజా షేక్, తూరంగి లోకేష్, కొండపల్లి ఉమాశంకర్, అనిల్ కుమార్ జగన్నాథం, సవరపు సతీష్, శంకర్, కాలిద్ సఫల మహమ్మద్, దేవు జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని బలోపేతం చేస్తూ, సంక్షేమ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం గాంభీర్యంగా ముందుకు సాగుతున్నదని స్పష్టమైంది.





# చెక్ పవర్ వెనుక కుట్రల మాయాజాలం

## సర్పంచ్ చంద్రికకు న్యాయం కోరుతూ వైఎస్సార్సీపీ ధర్నా

**పెనుమంట్ర,పెన్ పవర్, జూలై 23:** పండితవిల్లూరు గ్రామ సర్పంచ్ యిళ్ల లక్ష్మి చంద్రిక చెక్ పవర్ రద్దు చేయడాన్ని రాజకీయం చేస్తున్న కుట్రగా వైఎస్సార్సీపీ నేతలు అన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని, ప్రజా ప్రతినిధిని అవమానించడమని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో బుధవారం పోడూరు మండల పరిషత్ కార్యాలయం ఎదుట వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు.సర్పంచ్ చెక్ పవర్‌ను వెంటనే పునరుద్ధరించాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎంపీడీవో బి. మంగా కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ గుంటూరు పెద్దిరాజు మాట్లాడుతూ చంద్రికపై ఆరోపణలు అసత్యమైనవే కాక, కావాలనే ఆమెను పక్కకు నెట్టే కుట్ర భాగంగా చూస్తున్నారని అన్నారు. వైఎస్సార్సీపీ అధికారం కోల్పోయిన తరువాత మండలంలోని పార్టీకి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలపై ఒత్తిళ్లు పెరిగాయని అన్నారు. చింతపల్లి గురుప్రసాద్ కూడా ఇదే సంతాపాన్ని వ్యక్తం చేస్తూ టిడిపి నేతలు చంద్రికను రాజకీయంగా వేధిస్తున్నారు. చెక్ పవర్ రద్దు చేయడం ఇందుకు భాగం మాత్రమే అన్నారు. నిజంగా నిధుల దుర్వినియోగం జరిగి ఉంటే, సంబంధిత అధికారుల ద్వారా విచారణ జరపాలని అన్నారు. సర్పంచ్ ఇళ్ల చంద్రిక మాట్లాడుతూ నన్ను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని రాజకీయంగా వేధిస్తున్నారు. ఎలాంటి విచారణకైనా నేను సిద్ధం. నాపై చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నలో సర్పంచ్ లు గుబ్బల ఉషారాణి, గుడాల శిరీష,చుట్టుగొళ్ళ పూర్ణిమ, రామన వీర్రాజు, గొట్టుముక్కల సోనియా రాణి, వైస్సార్సీపీ నాయకులు యిళ్ల శ్రీనివాస్, గెద్దాడ ఏకలవ్య, పిల్లి నాగన్న,గుడాల చంటి, గుబ్బల బ్రహ్మం,గుట్టుముక్కల రమేష్, సుంకర సీతారాం, వైస్సార్సీపీ యువ నాయకులు సునీల్ మరియు నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హోం మంత్రిని కలిసిన పోలవరం ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జులై 23:** శాంతిభద్రతాలు పరిరక్షణ అత్యంత ముఖ్యమని పోలీసింగ్ వ్యవస్థ బలోపేతానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు .బుధవారం ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలో పోలవరం పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవాన్ని ఆమె ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ పోలవరం ప్రాంతాన్ని రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడమే ఈ ప్రభుత్వం లక్ష్యమని ఆమె అన్నారు. పోలీస్ స్టేషన్లో మౌలిక వసతులు మరింత బలోపేతం చేసేందుకు కృషి చేనున్నట్లు ఆమె తెలిపారు .ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు ,ఏపీ ట్రేకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కే ప్రశాంత్ కిషోర్ ,పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు, పోలవరం, జీలుగుమిల్లి సిఐలు పి.బాల సురేష్ బాబు, బి వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బయోమెట్రిక్ కోసం ఉపాధ్యాయుల ఇక్కట్లు

## సెల్ సిగ్నల్ లేక ఇక్కట్లు

**గంగవరం, పెన్ పవర్ జూలై 23:** పాఠశాల విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుకల పంపిణీ నిర్ధారణ కోసం చేపట్టిన బయోమెట్రిక్ అథ్లెటికేషన్ ప్రక్రియ ఏజెన్సీలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు కొరకరాన్ని కొయ్యగా తయారైంది. బయోమెట్రిక్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారుల ఆదేశాలు కమ్యూనికేషన్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. ఇటీవల ఏజెన్సీలో ప్రభుత్వ ప్రైవేటు నెట్వర్క్ సెల్ టవర్లు ఏర్పాటు చేసినప్పటికీ వాటి మెయింటినెన్స్ సరిగా లేకపోవడంతో ఆ టవర్లు నిరుపయోగంగా అలంకారప్రాయంగా మిగిలిపోయాయి. సెల్ సిగ్నల్ కోసం ఉపాధ్యాయులు విద్యార్థులు సిగ్నల్ ఉండే ప్రదేశాలకు వెళ్లి బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ వారి కష్టం నిరుపయోగంగా మిగిలిపోతుంది. సెల్ సిగ్నల్ సరిగ్గా లేకపోవడంతో సమీపంలోని కొండలు గుట్టలపై వచ్చే సిగ్నల్ కోసం పడిగాపులు కాస్తున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు సైతం క్షేత్రస్థాయిలో ఇబ్బందులు తెలిసినప్పటికీ ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తూ ఆందోళనకు గురి చేస్తున్నారని ఉపాధ్యాయులు వాపోవుచున్నారు. విద్యార్థులను సిగ్నల్ కోసం సమీప ప్రాంతాలకు కాలినడకన ద్విచక్ర వాహనాలపై చిన్నపిల్లలను తరలించడం వల్ల ఏదైనా ప్రమాదం సంభవించినట్లయితే ఎవరు బాధ్యులని తల్లిదండ్రులు వాపోవుచున్నారు. బుధవారం గంగవరం మండలం కొమరవరం కు చెందిన విద్యార్థులను అధ్వాన స్థితిలో ఉన్న రహదారిలో ద్విచక్ర వాహనంపై కుసుమర్రై జంక్షన్ వద్దకు ఉపాధ్యాయులు తరలించి బయోమెట్రిక్ ప్రక్రియ చేపట్టారు. గోతులు అధ్వాన స్థితిలో ఉన్న రహదారిపై పిల్లలను తరలించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





# బిజెపి పార్టీ అసెంబ్లీ సెక్రటరీగా బొర్రా కామేశ్వరి

## బి.జె.పి.జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి

**వి.ఆర్.పురం పెన్.పవర్.జూలై.23:** మండలంలో వడ్డిగూడెం గ్రామానికి చెందిన బొర్రా కామేశ్వరి,ను బిజెపి పార్టీ అసెంబ్లీ సెక్రటరీగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి నియమించారు.బిజెపి పార్టీ మండల నాయకులు కార్యకర్తలు బొర్రా కామేశ్వరి ను శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.బొర్రా కామేశ్వరి ఎన్నో సంవత్సరాల నుండి బి.జె.పి.పార్టీలో పని చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ అధిష్టానం బొర్రా కామేశ్వరి ను గుర్తించి,అసెంబ్లీ సెక్రటరీగా నియమించారు.ఈ సందర్భం గా బి.జె.పి.అసెంబ్లీ సెక్రటరీ,బొర్రా కామేశ్వరి మాట్లాడు తూ బి.జె.పి.పార్టీ బలో పేతానికి కృషి చేస్తానని అన్నారు. బొర్రా కామేశ్వరి బి.జె.పి.జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారికు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం బి.జె.పి. మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు ఆధ్వర్యంలో వడ్డిగూడెం గ్రామ ప్రజలతో కూటమి సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు,కండువా వేసి పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బి.జె.పి. నాయకులు కడుపు వెంకటర మణ,మండల సెక్రెటరీ ఉయిక రత్తయ్య,ఉయిక శంకరయ్య,సన్యాసి మల్లయ్య, సొంది నాగేశ్వరావు,గూటాల రాంబాబు,కుందూరు పావని తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ప్రత్యేక పూజలు



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 23 :** మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని శివాలయంలో మాస శివరాత్రి కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు ముద్రగడ పద్మనాభం ఇటీవల కాలంలో తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో తీవ్ర ఆందోళన చెందామని, అయితే ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉండడంతో ఊపిరి పీల్చుకున్నామన్నారు. మెరుగైన వైద్య సేవలు అనంతరం త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆ భగవంతుని ప్రార్థించటమే కాకుండా, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.

# విద్యుత్ శాఖ నిర్వాకంతో రాకపోకలకు ఇబ్బంది



**ఆలమూరు, పెన్ పవర్,జూలై 23:** విద్యుత్ శాఖ నిర్వాకంతో పెదపల్ల మొదటి వార్డులోని ప్రజలకు, కాలనీ ప్రజలకు ఇబ్బందులు ఏర్పడనున్నాయి. ఇప్పటికే గ్రామాల్లో రహదారులు ఆక్రమణలతో కుంచించుకుపోగా ఇప్పుడు విద్యుత్ శాఖ రహదారులపైకి విద్యుత్ స్తంభాలను నిలబెట్టడంతో రాకపోకలకు అనేక ఇబ్బందులు ఏర్పడతాయని అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయంలోకి వెళ్తే పెదపళ్ల మొదటి వార్డులోని పాత ఇనుప స్తంభాలు తీసివేసి నూతనంగా సిమెంట్ స్తంభాలు విద్యుత్ శాఖ ఏర్పాటు చేస్తోంది. ఈ క్రమంలో కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిలో పాత ఇనుప స్తంభాన్ని తొలగించకుండా రహదారి పైకి విద్యుత్ స్తంభాన్ని నిర్మిస్తూ ఉండడంతో అక్కడివారు గతంలో అభ్యంతరం చెప్పారు. విద్యుత్ స్తంభం వెనక్కి వేసుకునేలా ఇంటి యజమానిని కూడా అక్కడివారు ఒప్పించారు. అయినా విద్యుత్ శాఖ తీవ్ర నిర్లక్ష్యంతో స్తంభాన్ని రహదారిపై వేస్తూ ఉండడం గమనార్హం. గతంలో ఈ రహదారిపై భారీ వాహనాలు సైతం వెళ్లేవని ఇప్పటికే రహదారి కుంచించుకుపోయిందని, ఇప్పుడు ఈ స్తంభం కూడా నిర్మిస్తే కనీసం అంబులెన్స్ కూడా వెళ్లే మార్గం ఉండదని అక్కడివారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై గతంలో విద్యుత్ శాఖ కార్యాలయంలో ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని అయినా పరిష్కారం కాలేదని వారు తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఈ స్తంభాన్ని వెనక్కి జరిపి వేయాలని, గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు వేసే సందర్భంలో స్థానికుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తు అవసరాలు దృష్టిలో పెట్టుకొని విద్యుత్ స్తంభాలు నిర్మించాలని కోరుతున్నారు.

## గుర్తేడును మండలకేంద్రంగా ప్రకటించాలి

**వై.రామవరం, పెనపవర్, జూలై 23:** గుర్తేడును మండల కేంద్రంగాప్రకటించాలని, అప్పర్ పార్ట్ లో ఉన్నఆరు పంచాయతీ ల ప్రజలు కోరుకుంటు న్నారని గుర్తేడు సర్పంచ్ తెలిపారు. వై రామవరం మండలాన్ని రెండుగా విభజిస్తే గుర్తేడు మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని అధిక సంఖ్యలో ప్రజలు కోరుకుంటున్నారన్నారు. డొంకరాయి మండల కేంద్రంగా చేస్తే బొడ్డగండి పంచాయితీ ప్రజలకే అనుకూలంగా ఉంటుందని అన్నారు. గుర్తుతెడను మండల కేంద్రంగా చేస్తే కానివాడ, ధారగడ్డ,గుర్తేడు, పాతకోట, చింతలపూడి పంచాయతీల ప్రజలకు అనుకూలంగా ఉంటుందని పలువురు కోరుతున్నారని తెలిపారు. గిరిజన ప్రజల యొక్క మనోభావాలను వారి యొక్క సౌలభ్యం కోసం గుర్తేడు ను మండల కేంద్రముగా చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.

## మద్యం మత్తులో అదుపుతప్పి ఆటో బోల్తా



**సీతానగరం, పెన్ పవర్, జూలై23:** అదుపుతప్పి ఆటో బోల్తా పడి సీతానగరం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని వంగలపూడి గ్రామం నుంచి సీతానగరం వెళ్తున్న ఆటో సింగవరం ఏటిగట్టు సమీపంలో అదుపు తప్పి పంట పొలాల్లోకి బోల్తా పడింది. ప్రమాద జరిగిన సమయంలో ఆటో బోల్తాపడిన పొలంలో నీరు ఉండడంతో ఆటోలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తపిందని ఆటో డ్రైవర్ మద్యం సేవించి పంట పొలంలోకి దూసుకెళ్ళిపోవడంతో ఏది ఏమైనా మండలంలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఆటోలో ప్రయాణికుల సంఖ్య పరిమితికి మించి అధికంగా ప్రయాణించడంతో ప్రమాదాలకు కారణమవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. తర్వాత రోడ్డు రవాణాశాఖ పోలీస్ అధికారులు అవగాహన కల్పిస్తున్నప్పటికీ చర్యలు కొన్ని సందర్భాల్లో తీసుకోకపోవడంతో ఆటో డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణ కూడా ఉన్నాయి. ఏది ఏమైనా అధికారుల నిఘా కొరవడినట్టు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అధిక లోడులను నియంత్రించి అన్ని ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా ఉంటేనే ఆటోలు రాకపోకలు చేసేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. అతివేగం, మితిమీరిన లోడులతో ప్రమాదం మండలంలోని ఆటోలు, లారీలు మితిమీరిన వేగంతో పాటు పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్లడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని బుధవారం జరిగిన ఆటో ప్రమాద ఘటనను రోడ్డు ప్రమాదాలకు కారణం ముఖ్యంగా ఆటోలు, ఇతర వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని వెళు న్న సందర్భాల్లో అధికశాతం ప్రమాదాలు బారిన పడుతున్నాయని అలాగే రహదారిపై మితిమీరిన లోడులతో భారీ వాహనాలు అతివేగంగా వెళ్లడంతో అనేకసార్లు ప్రమాదం జరిగి ఎంతోమంది మృతి చెందే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరంతరం పర్యవేక్షణ చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించి, నిబంధనలు పాటించని వాహన దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు,

## సౌండ్స్, లైటింగ్, డెకరేషన్ అండ్ సప్లై కంపెనీస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 23:** మండలంలోని ప్రక్కిలంక జంక్షన్ రావిపాటి కళ్యాణ మండపంలో జరిగిన తాళ్లపూడి, పోలవరం, గోపాలపురం మూడు మండలాల సౌండ్స్, లైటింగ్, డెకరేషన్ అండ్ సప్లై కంపెనీస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ఇళ్లలో చేసుకొనే ఏ శుభకార్యానికైనా లైటింగ్, డెకరేషన్, టిప్-టాప్ సామాన్లతో మన ఇంటిని చక్కగా అలంకరించి రూపుదిద్దేది వీళ్ళేనని కొనియాడారు. యూనియన్‌కు అన్ని విధాలా సహకరిస్తామని, కార్పొరేషన్ లోన్లు మీరు పెట్టుకుంటే లబ్దిపొందే ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా యూనియన్ కుటుంబంతో సహా ప్రతిఒక్కరిని సత్కరించుకుంటూ, ప్రేక్షకులను అలంకరించడానికి డాన్స్, నృత్యాలు, చక్కటి విందు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు. ఈ కార్యక్రమానికి టిడిపి కొవ్వూరు నియోజకవర్గ టూ మెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, తాళ్ళపూడి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంటా కృష్ణ, యూనియన్ కుటుంబ సభ్యులు, మిత్రులు తదితరులు హాజరయ్యారు.

## అల్లవరం నూతన ఎస్ఐ బాధ్యతలు స్వీకరించిన బి.సంపత్ కుమార్



**అల్లవరం, పెన్ పవర్, జూలై 23:** అల్లవరం నూతన ఎస్ఐగా బుధవారం బి. సంపత్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రత ల పరి రక్షణకు కృషి చేస్తమన్నారు. ఆ సాంఘిక కార్యక్రమాలు జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సైకు శు భాకాంక్షలు తెలిపారు ఇక్కడ పని చేసిన ఎస్ఐ తిరుమలరావు బదిలీ చేశారు

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

## రైతులకు ఈ-పంట నమోదు, పంట బీమాపై అవగాహన

**కె గంగవరం పెన్ పవర్ జులై 23:** కే గంగవరం మండలం పామర్రు మరియు యండగండి గ్రామాల్లో బుధవారం నాడు 'పొలం పిలుస్తోంది 'కార్యక్రమం నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి నేతృ త్వంలో చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామచంద్రపురం సహా య వ్యవసాయ సంచాలకులు బి. నాగక ుమార్ మాట్లాడుతూ, ఖరీఫ్-2025 సీజ న్‌కు సంబంధించి రైతులందరూ తప్పని సరిగా ఈ-పంట నమోదు చేయిం చుకోవాలని సూచించారు. పంట నమోదు ప్రారంభమైందని, ప్రతి ఎకరాకు రూ. 80/- నామమాత్రపు ప్రీమియంతో పంట బీమా తప్పనిసరిగా చేసుకోవాల్సిన అవస రం ఉందని ఆయన వివరించారు. ఈ కార్యక్ర కమంలో పామర్రు సర్పంచ్ వాసంశెట్టి సూరిబాబు, ఎమ్పీటీసీ సభ్యుడు కపిల్, వ్యవసాయ విభాగానికి చెందిన ఏఈఓ హేమంత్, వివిఏలు హరిబాబు, శ్రీలక్ష్మి మరియు ఇతర వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.







## హరిహర వీరమల్లు చిత్రం విజయం కోరుతూ ప్రత్యేక పూజలు, బైక్ ర్యాలీ

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 23:** డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీర మల్లు చిత్రం ఈనెల 24న విడుదల అవుతున్న సందర్భంగా సినిమా విజయం కోరుతూ బుధవారం జగ్గంపేట మండలం రామవరంలో జనసేన జగ్గంపేట ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. రామవరం గ్రామంలోని ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జగ్గంపేట ఎస్విఎఫ్ శ్రీనాగేశ్వరా థియేటర్ నుంచి జగ్గంపేట పుర వీధుల గుండా జనసేన నాయకులు, కార్యకర్తలు, పవన్ కల్యాణ్ అభిమానులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. డీజే సౌండ్ బాక్సులతో జై పవన్ కల్యాణ్ అంటూ నినాదాలు చేస్తూ అభిమానులు సందడి చేశారు. అలాగే బుధవారం రాత్రి 9.30 గంటలకు వేసిన బెనిఫిట్ షోకు భారీ సంఖ్యలో అభిమానులు చేరుకుని ఫ్లెక్సీలు కట్టి బాణాసంచా కాల్చి హెూరెత్తించారు.

## గిరిజన రైతులకు 300 ఎకరాల్లో నాటేందుకు జీడి మామిడి, సీతాఫల మొక్కల పంపిణీ




**రాజవొమ్మంగి, పెన్ పవర్ జూలై 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్‌లోని రాజవొమ్మంగి మండలంలో ఈ రోజు గిరిజన రైతులకు జీడి మామిడి, గోల్డెన్ సీతాఫల మొక్కలు పంపిణీ చేశారు. గౌరవ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు రంపచోడవరం ప్రాజెక్టు వ్యవసాయ అధికారి శ్రీ దేవాదానం నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. మొత్తం 300 ఎకరాల వరకు ఈ పంటలు నాటేలా మొక్కలు రైతులకు అందజేశారు. కిమ్మలగడ్డ, సూరంపాలెం, వయ్యాడ, సింగంపల్లి, సరభవరం, వనకరాయ, దాకరాయి, నెల్లిమట్ల, కింద్ర తదితర గ్రామాల్లోని రైతుల పొలాలను సందర్శించి అధికారులు పరిశీలనలు జరిపారు. సమీప గ్రామమైన కింద్ర కాలనీలోని ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించి, అక్కడి మోటార్ల పనితీరును గమనించారు. అదే గ్రామంలో జైన్ కంపెనీ నిర్వహిస్తున్న ఫారంపండ్లు, అలాగే ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న రైతు గంప నాగరాజు పొలంలో నాటిన 40 రకాల పండ్ల మొక్కలను పరిశీలించారు. గ్రామస్థులతో సమావేశం నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఏ.డి., వ్యవసాయ శాఖ సిబ్బందిలో అప్పలస్వామి, శోభన్ బాబు, రామరాజు, తామ సూరిబాబు, గాంధీ, ఆదినారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. గిరిజన రైతులు, గ్రామస్తులు సైతం ఈ కార్యక్రమానికి హాజరై తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## గుమ్మడికాయల మాటున గోవుల అక్రమ రవాణా

**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 23:** కిర్లంపూడి మండలం కృష్ణవరం, టోల్ ప్లాజా వద్ద అక్రమంగా గోవులు రవాణా చేస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా జగ్గంపేట సిఐ,వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం ఒక అశోక్ లైలాండ్ మినీ వాహనంలో పైన గుమ్మడికాయల బస్తాలను తమ వ్యాపారి నిమిత్తం తరలించినట్టుగా నటించి ఆ వాహనంలో కింద భాగంలో గోవులను, దూడలను దుండగులు అక్రమంగా తరలిస్తున్నట్టు తెలిపారు. హింసాత్మకంగా గోవులను, దూడలను తరలిస్తున్న దుండగులపై కేసులు నమోదు చేస్తున్నట్టు సిఐ తెలిపారు. ఈ తనిఖీలలో కిర్లంపూడి ఎస్సై, జి సతీష్, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## కోనసీమ పి.ఎం.పి., ఆర్.ఎం.పిల నూతన కమిటి ఎన్నిక

**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 23:** కోనసీమ పి.ఎం.పి., ఆర్.ఎం.పి వెల్ ఫేర్ అసోసియేషన్ సమా వేశం అంబాజీపేట మండలం మాచవరం షాధిఖానా భవనం నందు బుధవారం జరిగింది. ఈ సమావేశంలో కోనసీమ ప్రాంతంలో ఉన్న పి.ఎం. పి., ఆర్. ఎం. పిలు పాల్గొన్నారు. కోనసీమ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా ఎన్. లక్ష్మణ రావు, అధ్యక్షులుగా కె.బాబురావు, ప్రధాన కార్యదర్శిగా ఎం.డి. రఫీ, కోశాధికారిగా డి. వెంకటే శ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మూడు సంవత్సరాలు వీరు ఆయా పదవులలో కొనసాగేలా 16 మండలాల అధ్యక్ష కార్యదర్శులు, కోనసీమ కార్యవర్గ సభ్యులు వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినట్లు సభ్యులు తెలిపారు. ఏకగ్రీవంగా ఎంపికైన వారికి సభ్యులు అందరికి అభినందనలు తెలిపారు.

# ఏలేశ్వరం మరిడమ్మ ఆలయం వద్ద మహాన్నదానం

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 23:** స్థానిక లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రాంగణంలో శ్రీమరిడమ్మ ఆలయం వద్ద ఆలయ కమిటీ నిర్వాహకులు బుధవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 5000 మంది భక్తులు పాల్గొని అన్న తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఏలేశ్వరంలో గత 25 సంవత్సరాల నుండి ఆషాడ మాసం చివరి ఆదివారం రోజున అమ్మవారికి జాగరణ తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం అమ్మవారి అన్న ప్రసాదాలు వితరణ చేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులు ఆషాడ మాసంలో అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో కొలవడం ఇక్కడ అనువాయితీగా వస్తుందన్నారు. ఆలయ ధర్మకర్త పెనుగొండ నాగేశ్వరరావు, అధ్యక్షులు జ్యోతుల సత్యనారాయణ, కార్యదర్శి గొర్రెల శివ, సభ్యులు ఏ ఆనందరావు, వాకాడ కనకరాజు, కిలపర్తి భాస్కరరావు, వడ్డానపు లోవరాజు, వైబోగుల సుబ్బారావు, వైభోగుల చిన్న, గెద్దె సత్తిబాబు, కూరాకుల చంటి, సిరిపురం శ్రీనివాస్, బూడి జగదీష్ తదితరులు భక్తులకు సహాయ సహకారాలు అందించారు. మహా అన్నదాన కార్యక్రమంలో స్థానిక నాయకులు, పుర ప్రజలు, వర్తక వ్యాపారస్తులు, లారీ యూనియన్ సభ్యులకు కుటుంబాలు మహా అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.



